Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 81

ఆదివారం
సెప్టెంబర్,3,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల- రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

## జగిత్యాల హరిహరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల సెప్టెంబర్ 02 (ప్రజా మంటలు): జగిత్యాల, బ్రాహ్మణ వాడ హరిహరాలయంలో శ్రావణమాస సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు ఆలయంలోని మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారికి బ్రాహ్మణోత్తములు మహా ఆశీర్వాసనం చేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## రోదసీ అన్వేషణలో.. మన ప్రయత్నాలు కొనసాగుతాయి : మోడీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్,2:
భారత్ తన మొదటి సోలార్ మిషన్ ఆదిత్య ఎల్1 లాంచింగ్‌ను విజయవంతంగా చేపట్టడంప ఇస్రో బృందానికి ప్రధాని మోడీ అభినందనలు తెలిపారు. " చంద్రయాన్ 3 విజయం తర్వాత భారత్ తన రోదసీ యాత్రను కొనసాగిస్తోంది. సోలార్ మిషన్ ఆదిత్య ఎల్1 లాంచింగ్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు ఇస్రో శాస్త్రవేత్తలకు నా అభినందనలు. మానవాళి సంక్షేమం కోసం రోదసీపై అవగాహన పెంపొందించుకోవడానికి, ఈ శాస్త్రీయ ప్రయోగాలు అవిశ్రాంతంగా కొనసాగుతాయి" అని ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా తెలిపారు.

## అంతరిక్ష పరిశోధనల్లో

# మరో అడుగు

- నింగిలోకి దూసుకెళ్లిన ఆదిత్యా ఎల్-1 శాటిలైట్
- సూర్యుడిపై పరిశోధనలకు ఇస్రో ప్రయత్నం...



శ్రీహరికోట,సెప్టెంబర్2:
అంతరిక్ష పరిశోధనల్లో మరో అడుగు పడింది. వరుస విజయాల ఉత్సాహంతో ఉన్న ఇస్రో..చంద్రయాన్ స్ఫూర్తితో ఇప్పుడు ఆదిత్యుడిని అందుకునే ప్రయత్నంలో ఉంది. ఆదిత్యుడిపై పరిశోధనలకు గాను ఆదిత్యా ఎల్-1 శాటిలైట్‌ని నింగిలోకి ప్రవేశ పెట్టగా అది విజయవంతంగా దూసుకుని వెళ్లింది. షార్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి సరిగ్గా 11.50 గంటలకి పీఎస్ఎల్‌వీ సీ-57 రాకెట్ ప్రయోగం జరిగింది. నిప్పులు చెరుగుతూ నింగిలోకి పీఎస్ఎల్‌వీ సీ-57 రాకెట్ దూసుకెళ్లింది. 63 నిమిషాల పాటు 235 కి.మీ దూరం నింగిలోకి ప్రయాణించిన అనంతరం భూ స్థిర కక్ష్యలోకి ఆదిత్యా ఎల్-1 శాటిలైట్‌ని పీఎస్ఎల్వీ సీ-57 రాకెట్ ప్రవేశపెట్టనుంది. మిషన్ ఆదిత్య ప్రయోగానికి సుమారు రూ.378 కోట్లు ఇస్రో వెచ్చించింది. ఈ ప్రయోతగంతో షార్‌లో తీవ్ర ఉత్కంఠ చోటు చేసుకుంది. మిషన్ ఆదిత్య విజయంపై ఇస్రో శాస్త్రవేత్తలు గట్టి ధీమాతో ఉన్నారు. పీఎస్ఎల్‌వీ సీ-57 సైతం దిగ్విజయంగా నింగిలోకి దూసుకువెళుతోంది.

## 54 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు..

- రాష్ట్ర విద్యాశాఖ జీవో జారీ...



హైదరాబాద్,సెప్టెంబర్,2:
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందజేసే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం ఈ ఏడాది 54 మంది టీచర్లను ఎంపిక చేశారు. 2023- 24 విద్యాసం వత్సరానికి గాను 54మంది టీచర్లను ఎంపికచేస్తూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ శనివారం జీవోను జారీచేశారు. ప్రభుత్వ పాఠశాలు, గురుకులాలు, డైట్‌కాలేజీల్లో పనిచేస్తూనే, ఉత్తమ సేవలందించినందుకు గాను వీరిని అవార్డులు వరించాయి.

## అప్పుడు ఢిల్లీ.. ఇప్పుడు బెంగళూరు కాంగ్రెస్ రాజకీయాలపై కవిత ఫైర్



హైదరాబాద్,సెప్టెంబర్2:
కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేస్తున్న హస్తం పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుగా మారిన కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడ్డారు.

## దేశంలో ఏకకాలంలో

# లోక్ సభ,అసెంబ్లీ ఎన్నికలు



- ఒకే దేశం-ఒకే ఎన్నిక కార్యాచరణపై కేంద్రం ఆలోచన
- మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చైర్మన్ గా కమిటీ
- తాజాగా సభ్యులను నియమించిన కేంద్రం

న్యూఢిల్లీ,సెప్టెంబర్,2:
దేశంలో లోక్ సభ ఎన్నికలు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎ న్నికలు ఏకకాలంలో నిర్వహించే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం-ఒకే ఎన్నిక కార్యాచరణకు సంకల్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మాజీ రాష్ట్ర పతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీని ఏ ర్పాటు చేసింది. తాజాగా ఈ కమిటీలో సభ్యులను నియ మించింది. 8 మంది సభ్యులతో ఈ కమిటీకి రూపకల్పన చేసింది. ఈ కమిటీకి చైర్మన్ గా రామ్ నాథ్ కోవింద్ వ్య వహరిస్తారు. అమిత్ షా, అధిర్ రంజన్, గులాంనబీ ఆజా ద్, ఎన్ కే సింగ్, హరీశ్ సాల్వే, సుభాష్, సంజయ్ కొఠారీ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక సాధ్యాసాధ్యాలు, విధి విధానా లపై ఈ కమిటీ అధ్యయ నం చేయనుంది. కాగా, సెప్టెంబరు 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిం చాలని నిర్ణయించిన కేంద్రం... ఈ సమావేశాల్లోనే ఒకే దేశం-ఒకే ఎన్నికపై కీలక నిర్ణయం తీసుకునే అవ కాశమున్నట్టు తెలుస్తోంది

## శ్రీవారిని దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే



తిరుమల,సెప్టెంబర్2:
తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం కుటుంబ సమేతంగా తిరుమల చేరుకున్న ఆయన శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగసాయి మండపంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం అందజేశారు. ఆలయం వెలుపల ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయాలని, బీఆర్ఎస్ దేశవ్యాప్తంగా ప్రభావం చూపాలని వేడుకున్నట్లు చెప్పారు.

## ఢిల్లీ ఐఐటి విద్యార్థి ఆత్మతహత్య..



న్యూఢిల్లీ,సెప్టెంబర్2:
ఢిల్లీ ఐఐటీలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. తన హాస్టల్ గదిలో ఉరేసుకున్నాడు. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం 6 గంటల సమ యంలో చోటు చేసుకుంది.మ్యాథమెటిక్స్,కంప్యూటింగ్‌లో బీటెక్ చదువుతున్న బాధిత విద్యార్థి కొన్ని సబ్జెక్టులు తప్పాడు. దీంతో గత ఆరు నెలల నుంచి హాస్టల్‌లోనే ఉంటూ చదువుకుంటున్నాడు.

# రాజస్థాన్‌లో దారుణ ఘటన




## భార్యను నగ్నంగా ఊరేగించిన భర్త
## ముగ్గిరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

జైపూర్,సెప్టెంబర్2:
రాజస్థాన్‌లో ఘాతుకం జరిగింది. సొంత భర్తే భార్యను నగగ్నంగా ఊరేగించాడు. ఓ గిరిజన మహిళ (21)ను తన భర్తే విపరీతంగా కొట్టి, ఆమెను వివస్త్రను చేసి ఊరిలో ఊరేగించాడు. ఈ ఘటన రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్ జిల్లాలో గురువారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో ఆమె భర్త.. ఆమెను ఇంటి బయటే విపరీతంగా కొట్టాడు. ఆ సమయంలో ఆమె సహాయం కోసం అరిచినప్పటికీ అతను పట్టించుకోకుండా ఆమెను అందరి ముందు వివస్త్రను చేసి ఊరేగించాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని, మరికొందరిని అరెస్టు చేసే అవకాశం ఉందని శనివారం పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ డిజిపి ఉమేష్ మిశ్రా మాట్లాడుతూ.. 'పెళ్లయినా ఆమె భర్తతో కాకుండా.. మరో వ్యక్తితో సహజీవనం చేస్తున్నందుకు అత్తమామలు, భర్త ఆగ్రహానికి గురయ్యారు. ఆమెను భర్తే కిడ్నాప్ చేసి తమ ఊరికి తీసుకెళ్లి.. ఆమెను కొట్టి.. అందరిముందు వివస్త్రను చేసి ఊరిలో ఊరిగేంచారు. వివాహేతర సంబంధం కారణంతోనే ఆమెపై భర్తే దాడికి పాల్పడ్డాడు.'

## ధర్మపురికి పోటెత్తిన భక్తులు...

ధర్మపురి,సెప్టెంబర్2:
జగిత్యాల జిల్లా ధర్మపురిలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం శనివారం సందర్భంగా లక్ష్మీ నరసింహుడి దర్శనానికి భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుండటంతో స్వామివారి దర్శనానికి క్యూ లైన్లు నిండిపోయాయి. దీంతో నారసింహుని దర్శనానికి రెండు గంటల సమయం పడుతున్నది.
తొలుత గోదావరిలో స్నానమాచరించిన భక్తులు నేరుగా ఆలయానికి చేరుకున్నారు. ఇక్కడ గోదావరి స్నానం పవిత్రంగా భావిస్తారు.

## ప్రజానాడి




# దళితద్రోహి పల్లా..

జనగామ,సెప్టెంబర్2:
జనగామ బీఆర్ఎస్‌లో వార్ ముదిరింది. పల్లా రాజేశ్వర్ రెడ్డిపై తాడోపేడో తేల్చుకునేందుకు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సిద్ధమయ్యారు. తన వర్గీయులపై కేసులు పెట్టించడాన్ని నిరసిస్తూ ముత్తిరెడ్డి వర్గం ఆందోళనకు దిగింది.
పల్లాకు వ్యతిరేకంగా జనగామ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. వారికి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సంఘీభావం తెలిపారు.
దళిత ద్రోహి పల్లా రాజేశ్వర్ రెడ్డి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. రోడ్డుపై తన షర్టు విప్పి నిరసన తెలిపారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి దళితులపై కేసులు పెట్టించడానికి నిరసిస్తూ ముత్తిరెడ్డి ఆందోళనలో పాల్గొన్నారు.

## జనగామలో ముత్తిరెడ్డి ఆందోళన



## హిమాచల్ వరదనష్టం పదివేలకోట్లు...



సిమ్లా,సెప్టెంబర్2:
ఈ ఏడాది భారీ వర్షాల కారణంగా అతలాకుతలమైన ఉత్తరాది రాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్ నష్టం పదివేల కోట్లుగా ఉంటుందని అంచనా. వర్షం కారణంగా సంభవించిన వరదలతో ఆ రాష్ట్రం పూర్తిగా దెబ్బతింది. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. సుమారు రూ. 10 వేల కోట్లకుపైనే ఆస్తి నష్టం వాటిల్లినట్లు అధికారుల అంచనా వేశారు. అయి తే, వర్షం సంబంధిత విపత్తు లో రాష్ట్రంలో సుమారు 400 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ రాష్ట్ర రెవెన్యూ మంత్రి జగత్‌సింగ్ నేగి తెలిపారు. జూన్ 24వ తేదీన రాష్ట్రంలో రుతుపవనా లు ప్రవేశించడంతో కుండపోతగా వర్షా లు కురిశా యి.

## యువత గంజాయి డ్రగ్స్ కు దూరం ఉండాలి బానిసలు కావద్దు మెట్ పల్లి మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్



**మెట్ పల్లి సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):**
మెట్ పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు మెట్పల్లి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్ గారు పాల్గొని మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు గంజాయి కి మరియు బెట్టింగ్ లకు దూరం ఉండాలని బానిసలుగా మారవద్దని కోరారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు మోటార్ సైకిళ్లు ఇవ్వవద్దని కోరారు. ఈనెల తొమ్మిదవ తేదీన మెట్పల్లి కోర్టులో జరిగే లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకొని వరకట్నపు మరియు మెయింటెనెన్స్ గృహింస చెక్ బౌన్స్ భూతగాదా కేసులు పరిష్కరించుకోవాలని కోరారు. పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, కార్యదర్శి తెడ్డు ఆనంద్, సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై ఉమాసాగర్ సర్పంచ్ తిరుపతిరెడ్డి, న్యాయవాదులు వెంకట నరసయ్య. శంకర్ రెడ్డి, రాజు మహ్మద్, వెంకటస్వామి, సురక్ష, సుధాకర్, నరసయ్య, గంగాధర్, సాయి కృష్ణ లతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఇవ్వాలని ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చిన న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు



**హుస్నాబాద్ సెప్టెంబర్ 02 ( ప్రజామంటలు):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలోని హుస్నాబాద్ న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు దాదాపు 25 మంది డబల్ బెడ్ రూమ్, నివేశ స్థలాల కొరకై స్థానిక మండల తాసిల్దార్ రవీందర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. హుస్నాబాద్ న్యూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బానోత్ హనుమంత్ మాట్లాడుతూ%ొా%. గత 15 సంవత్సరాల నుండి జర్నలిజంనే వృత్తిగా చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉంటున్న జర్నలిస్టులకి డబుల్ బెడ్ రూమ్ లేదా నివేశస్థలాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు విజయ్, అక్రమ్, రవీందర్, వంశీకృష్ణ, అనిల్ కుమార్, జగదీశ్వర్, శంకర్, వేణుమాధవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## యాగశాల, అన్న ప్రసాద భవన్ కి భూమిపూజ



**జమ్మికుంట (ప్రజామంటలు):**
జమ్మికుంట మున్సిపల్ కేంద్రంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం శివాలయం బొమ్మలగుడి లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న నిత్యాన్నదాన సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయ ట్రస్టీలైన కొండూరు వారి సహాయ సహకారాలతో మహాలక్ష్మి ఐరన్ అండ్ హార్డ్వేర్ యజమానులైన రామడుగు సునీత రవీందర్ ల సౌజన్యంతో నిర్మించుచున్న యాగశాల మరియు అన్నప్రసాద భవన్ కు దర్వాజ ఎత్తు కార్యక్రమం ఆలయ పూజారి అయిన మండల వేణుగోపాల్ శర్మ చే పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త గ్రామ పంచాయితీ భవనానికి భూమి పూజ



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):**
మండలం లోని వర్ష కొండ గ్రామంలో గ్రామ పంచాయితీ కొత్త భవనానికి సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోనుకంటి వెంకటి, వార్డ్ సభ్యులు చిక్కిళ్ళ దశ గౌడ్, సల్వాల రమేష్, మీరా కిషన్. కార్యదర్శి రాకేష్. నాయకులు దోమకొండ చిన్న రాజన్న, చెక్కిళ్ల అంజయ్య, తిరుపతి గంగారాం, సాకలి గంగాధర్, శంకర్ పాల్గొన్నారు.

# సంప్రదాయ రీతిలో సంకట హర చతుర్థి ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు



**ధర్మపురి సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):**
కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వాహ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని, అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని, లంబోదరుడని, శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.

**సంకట హర చతుర్థి ప్రత్యేకత:**
కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు. ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం , నిశి పూజ, చంద్రదర్శనానంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం , మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి. తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి, మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం. సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అధర్వ శీర్ష పూజలు, అభిషేకం, అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకా దులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాల లోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం. సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

**ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు:**
శ్రావణ శని వారం కృష్ణ పక్ష చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి " సంకటహర చతుర్థి" ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపనిషత్తులతో అబిషేకం హరతి మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించగా, కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , వేదపండితులు పాలెపు ప్రవీణ్ శర్మ, ముత్యాల శర్మ , స్థానిక వేదపండితులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, రాజగోపాల్, పునరుద్దరణ కమిటీ చైర్మన్, సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):**
హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరై వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరీంనగర్ మాజీ ఎంపీ పోన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.... గండిపల్లె గౌరవెల్లి ప్రాజెక్టు లను వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ వేసి 75 శాతం పని పూర్తి చేసిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అలాగే ప్రాంతానికి ఎంతో సేవ చేసిన నాయకుడు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి 108 అయితే నేమి 104 అయితేనేమి ఆరోగ్యశ్రీ అయితేనేమి ఫీజు రియంబర్మెంట్స్ అయితే నేమి ఇందిరమ్మ ఇండ్లు అయితే నేమి 185 రూపాయలకు తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు అయితేనేమి రైతు రుణమాఫీ ఉచిత కరెంటు ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు అట్టడుగు పేద వర్గానికి కూడా ప్రభుత్వ ఫలాలు అందేలా



రూపకల్పన చేసిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ : డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**ధర్మపురి సెప్టెంబర్ 02 ( ప్రజామంటలు):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం రోజున ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో స్థానిక నంది విగ్రహం వద్ద డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్ మాట్లాడుతూ....ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్ రాజశేఖర రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని, వారి రాజకీయ ప్రస్థానంలో ఓటమి అంటు ఎరుగని నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని, పేద ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించిన మహోన్నతమైన వ్యక్తి వైఎస్సార్ అని, వారి లేని లోటు కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికీ స్పష్టంగా కనిపిస్తుందని,ప్రతి కార్యకర్త వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందెని మొగిలి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫియొద్దిన్, ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ అధ్యక్షులు అప్పం శ్రవణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, టౌన్ యూత్ అధ్యక్షులు అప్పం తిరుపతి, స్తంభంకాడి గణేష్, పురుషోత్తం, షబ్బీర్ శ్రీకాంత్, రాజ్ కుమార్, ఇష్తికర్ ప్రశాంత్, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత సీఎం వైఎస్ సేవలు చిరస్మరణీయం కాంగ్రెస్ నేత నాగులూరు సాయిబాబా



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని సికింద్రాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగులూరు సాయిబాబా అన్నారు. శనివారం దివంగత సీఎం డా.వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిలకలగూడ లో ఆయన ఇంటి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ చిత్రపటానికి సాయిబాబాతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అడ్డగుట్ట భారతి, మెట్టుగూడ బాలమణి, మెట్టుగూడ ఆనంద్, లాలాపేట రామ్ లాల్, దేవుడు వెంకట్, అంజి, మనోహర్ బాబు, బాబా, ఆంజనేయులు, సతీష్ కుమార్, ప్రమోద్, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముషీరాబాద్, పంజాగుట్ట, సోమాజిగూడ, గాంధీ భవన్‌లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్. పర్వతాలు, కార్యదర్శి వై శ్రీనివాస్, వరద రాజు ఓబీసీ కన్వీనర్, రాజు మాజీ డివిజన్ అధ్యక్షుడు, వర్మ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, రాములు ఓబీసీ కోఆర్డినేటర్, నాగ సాయి, శ్రీకాంత్.

## చట్టసభల మాజీ ప్రజాప్రనిధులకు ఇస్తున్న మాదిరిగా పెన్షన్ ఇవ్వాలి - మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ నారాయణ



**జగిత్యాల సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):**
ఐదేళ్ల పాటు ప్రజాసేవలో నిమగ్నమై గ్రామలాభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లకు ఏ రాజకీయ పార్టీ మద్దతు తెలిపినా రాబోయే ఎన్నికల్లో గ్రామాల్లో మా సపోర్ట్ ఉంటుందని జగిత్యాల జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మచ్చ నారాయణ అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ ల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు మచ్చ నారాయణ ఆధ్వర్యంలో 3 రోజులుగా మాజీ సర్పంచులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా డిమాండ్లు నెరవేరేవరకు దీక్షలు కొనసాగిస్తామని చెప్పారు. ధీక్షలో ఎన్నం కిషన్ రెడ్డి, బాల ముకుందం, పెంబి పెద్ద మల్లయ్య, ఎం. డి. సలిమ్, పుదరినర్సయ్య, మిట్టపెల్లి జలపతి, నిమ్మల భారతి రెడ్డి, జంగా గంగా స్వామి, రాజ గంగారాం, అబ్దుల్ సలిమ్, మిట్టపెల్లి మోహన్ రెడ్డి, మామిడాల గంగాధర్, చిలువేరి రమేష్, రెబ్బాస్ మల్లయ్య, గంధం లక్ష్మయ్య, దుబ్బాక రాజాం, సిపెల్లి లచ్చయ్య, భుపెల్లి దేవయ్య, కొత్తకొండ లింగా గౌడ్, మామిడాల గంగధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు మాజీ పిసిసి అధ్యక్షులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు గారి ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది .ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇంగిలే రామారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జనహృదయనేత మరపురాని మహానేత వైస్సార్ అని గుర్తు చేసుకోవడం జరిగింది .ఉచిత విద్యుత్ 108, 104, ఉపాధి హామీ పథకం రుణమాఫీ ఫీజు రియంబర్స్మెంట్ ఇందిరమ్మ ఇల్లు ఆరోగ్యశ్రీ పావలా వడ్డీకే రుణాలు అభయ హస్తం 2 రూపాయలకే బియ్యం ఇలా మరెన్నో పథకాలు ప్రవేశపెట్టిన మహానేత అని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడిశాల పరమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ది శివ, ధంసాని రమేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పొన్నం ప్రభాకర్ గౌడ్

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):**



ఎల్కతుర్తి మండలం లోని గోపాల్పూర్ లో నాలుగు రోజుల క్రితం ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు, పెండ్యాల తిరుపతి తండ్రి, పెండ్యాల రాజయ్య అనారోగ్యంతో మరణించగా ఈరోజు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గోపాల్పూర్ లోని వారి ఇంటికి వెల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అనంతరం పెండ్యాల రాజయ్య ఫోటోకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్. కేడం లింగమూర్తి, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ, మంద సుమన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు హింగే శ్రీకాంత్, మండల నాయకులు పాక రమేష్, గూడెల్లి నవీన్, ఇందిరానగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంబాల రమేష్, కడారి సుధాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమిష్టి సమన్వయంతో ప్రశాంతముగా ఎన్నికలు జరుపుకోవాలి

## - పలు రాజకీయ పార్టీల నాయకులతో తిమ్మాపూర్ సిఐ ఇంద్రసేనా రెడ్డి



**చిగురుమామిడి సెప్టెంబర్ 02 ( ప్రజామంటలు):** సమిష్టి సమన్వయం తోనే ఎటువంటి అవాంతరములు లేని "ఇన్సిడెంట్ ఫ్రీ" ఎన్నికలు జరుగుతాయి అని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి అన్నారు. శనివారం చిగురుమామిడి మండల పోలీస్ స్టేషన్ నందు రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపద్యం లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, రూరల్ ఏసిపి తాంధ్ర రావు సూచనలతో మండల స్థాయి అన్ని పార్టీల ముఖ్య నాయకులతో ప్రజా ప్రతినిధులు యువజన సంఘ సభ్యులతో సమన్వయ సమావేశంను నిర్వహించటం జరిగింది, చిగురుమామిడి మండల పరిదిలో ఎలక్షన్ ప్రశాంత వాతావరణంలో జరపడానికి ఇక్కడ అధికారులు, సిబ్బంది తీసుకుంటున్న భద్రత పరమైన చర్యల గురించి రానున్న ఎమ్మెల్యే ఎన్నికల నేపద్యం లో అమలు చేయబోయే మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ గురించి వివరించారు. ఈ మీటింగ్ లో బాగముగా ప్రశాంత వాతరవరణంను దెబ్బతీసేలా ప్రవర్తించిన, ఏ పార్టీవారు అయిన సరియిన అనుమతులు లేకుండా ర్యాలీలు, ధర్నాలు, ఊరేగింపులు చేపట్టిన, డిజే లను వినియోగించిన చట్ట పరమైన చర్యలను తీసుకుంటామని తెలిపారు. ఏదైనా వర్గమును కాని పార్టీలను కాని ఉద్దేశ పూర్వకంగా కించపరిచేలా వ్యంగంగా లేదా చిత్రాల ద్వారా కించపరిచేలా సోషల్ మీడియా వాట్సాప్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ లో పోస్ట్ చేసిన వారిపైన చట్ట పరమైన చర్యలు ఉంటాయని ఇలా ఉద్దేశాపూర్వకంగా, దురుద్దేశంతో రెచ్చ గొట్టే వ్యాక్యలను ప్రచారం చేసేవారిని బైన్డోవార్ చేస్తామని హెచ్చరించారు. వాట్స్ అప్ గ్రూప్ లలో ఇటువంటి చర్యలకు పాల్పడితే వాటి యొక్క అడ్మిన్ బాద్యత వహించవలసి ఉంటుందని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. గత అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.... గత ఎన్నికలు సైతం ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నామని రాబోయే ఎన్నికలను కూడా ఏలాంటి గొడవలు లేకుండా జరుపుతామని వివిధ రాజకీయ పార్టీల నాయకులు పోలీసు లకు హామీ ఇచ్చారు. అనంతరం చిగురుమామిడి ఎస్ఐ సామల రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి పిలవగానే వచ్చిన రాజకీయ నాయకులకు అభినందనలు తెలుపుతూ చైతన్యవంతమైన చిగురుమామిడి మండలంలోనే జిల్లాలో ఫస్ట్ ఎలక్షన్ అవగాహన ప్రోగ్రాంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణా రెడ్డి, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి అందె స్వామి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథరెడ్డి, రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు టిఆర్ఎస్ మామిడి అంజయ్య, సిపిఐ అందే చిన్నస్వామి, సదాశివ రాజయ్య, బిజెపి దుద్దేల లక్ష్మీనారాయణ, పోలోజు సంతోష్ శ్రీనివాస్, వంశీ కాంగ్రెస్ కంది తిరుపతిరెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ ,బి ఎస్ పి సతీష్ బాబు తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి లు ఉప సర్పంచులు, వార్డ్ మెంబెర్ లు, అంబేద్కర్ సంఘ సభ్యులు, అన్ని పార్టీల గ్రామ అధ్యక్షులు, సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం

## - చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో గడిప గడపకు కాంగ్రెస్

## - కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద ప్రజల ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల అందిస్తాం : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్

**చిగురుమామిడి సెప్టెంబర్ 02 ( ప్రజా మంటలు):** చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో శనివారం కోలాహలంగా టిపిసిసి బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గారు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తో కలిసి గడప గడపకు తిరుగుతూ "కాంగ్రెస్ డిక్లరేషన్ను" వివరిస్తూ పర్యటన చేశారు.ప్రతీ గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని గ్రామప్రజలతో అడుగులో అడుగు వేసుకుంటూ పాదయాత్ర చేయడం జరిగింది అని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. సీతారాంపూర్ గ్రామంలో పాదయాత్ర చేస్తుంటే ప్రజలు మాకు అనేక సమస్యలు వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే సీతారాంపూర్ గ్రామ ప్రజలను పట్టించుకోకుండా కాలం గడుపుతున్నారని పొన్నం మండిపడ్డారు. సీతారాంపూర్ గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు పూర్తి స్థాయిలో పెన్షన్ లు, సంక్షేమ పథకాలను అందించకుండా పబ్బం గడుపుతున్నాడని స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను పొన్నం విమర్శించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని మరియు కాంగ్రెస్ పార్టీ పేద, ప్రజలందరికీ అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం మరియు బీజేపీ ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్ మరియు నిత్యవసర ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుంది అని మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరువురు కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో





పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కోహెడ, భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, చౌటపల్లి అయిలయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షుడు ఓరుగంటి భారతి దేవి, మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, బీసీ సెల్ అధ్యక్షుడు పొన్నం సంపత్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షాబొద్దిన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంద పర్శరాములు, కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు తేలు వెంకన్న, నాయకులు గోగూరి మురహరి రెడ్డి, బంద సంపత్, ముసాపురి తిరుపతి, పూదరి వేణుగోపాల్ గౌడ్ అన్ని గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# అక్కను చంపిన చెల్లె కోరుట్ల దీప్తి మృతి కేసులో వీడిన మిస్టరీఆర్మూర్-బాల్కొండ రూట్ లో పట్టుకున్న కోరుట్ల పోలీసులు -జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ప్రెస్ మీట్



**కోరుట్ల/జగిత్యాల సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):** కొరుట్లలో ఇటివల అనుమాన స్పదంగా మరణించిన దీప్తి మృతి కేసును చేదించిన 5 పోలీస్ ప్రత్యేక బృందాల కృషిని ఎస్పీ అభినందించారు. దీప్తి చెల్లెలు, చందన ఆమె లవర్ ఉమర్ సేక్ సుల్తాన్ కలిసి హత్య పారిపోయే ప్రయత్నంలో ఈ హత్య జరిగినట్లు తెలుస్తోంది. రాత్రి 2 గంటలకు చెల్లెలు చందన తన ప్రేమికుడుతో కలిసి, ఇంట్లో బంగారం దొంగతనం చేస్తుండగా చూసి అరిచిన దీప్తిని, అరవకుండా చున్నీతో కట్టేసి మూతికి ముక్కుకు ప్లాస్టర్ వేసి 1,25,000 రూపాయలు, 70 తులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. దీప్తి అప్పటికే మృతి చెందిన విషయం తెలియని చందన, ఆమె లవర్ ఉమర్ వెళ్ళేటపుడు దీప్తి మూతికి వేసిన ప్లాస్టర్ తీసేసి, కట్లు విప్పి వెళ్లారు. ఇది కావాలని చేసిన హత్య కాదని,



తొందరపాటుతో జరిగిందని ఎస్పీ భాస్కర్ తెలిపారు. హైదరాబాద్ లో ఉమర్ ఇంటికి వెళ్ళిన చందన, ఉమర్ లు. అక్కడి నుండి ముంబై పారిపోయేందుకు ప్లాన్ వేసి, పారిపోతుండగా వీరిని పోలీసులు పట్టుకుని, బంగారం, లక్ష రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. కేసు చేధనలో చాకచక్యంగా వ్యవహరించిన మెటుపల్లి డిఎస్పి రవీందర్ రెడ్డి, కోరుట్ల సిఐ ప్రవీణ్ కుమార్, కోరుట్ల ఎస్ఐ లు కిరణ్, మేడిపల్లి ఎస్ఐ చిరంజీవి, కథలాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుళ్ళు విజయ్, పురుషోత్తం, శ్రీను నాయక్ లను జగిత్యాల ఎస్పి ఏ. భాస్కర్ అభినందించినారు.

# స్పెషల్ క్యాంపెయిన్ డే సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ షేక్ యాష్మిన్ భాషా



**జగిత్యాల రూరల్ సెప్టెంబర్ 02( ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం పొలాస, లక్ష్మీపూర్ గ్రామాలలో పోలింగ్ స్టేషన్లలో.. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించిన జిల్లా కలెక్టర్ బిఎల్ఓ లకు పలు సూచనలు చేస్తూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మూడుకు నియోజకవర్గ పరిధిలో 785 పోలింగ్ స్టేషన్లలో రెండవ ఓటరు జాబితా స్పెషల్ క్యాంపెయిన్ డే ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ తెలంగాణ వారి ఆదేశాల ప్రకారం పగడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు. గత ఆగస్టు నెలలో 26,27 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ డే విజయవంతంగా కొనసాగిందని, ఈనెల అంటే సెప్టెంబర్ 1 ఒకటవ తేదీన నిర్వహించుకుని 02 వ తేదీ లో భాగంగా స్పెషల్ క్యాంపెయిన్ డే క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్స్ ను పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. రెండో ఓటర్ జాబితా బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్స్, దగ్గర (ఈఆర్ఓ) అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్స్ (ఏఈఆర్ఓ), జిల్లా ఎన్నికల అధికారి (డిఈఓ దగ్గర రెండవ ఓటర్ జాబితా అందుబాటులో ఉంచామని ఓటర్స్ తమ పేరు ఓటర్ జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలన్నారు. అర్హులైన 17ం మరియు 1-10-2023 నాటికి 18 సంవత్సరాలు దాటిన వారిని ఫామ్ 6 ద్వారా బిఎల్ఓ యాప్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, బూత్ లెవల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్ స్పెషల్ క్యాంపెయిన్ డే క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయాలన్నారు. రెండో ఓటర్ జాబితాలో డబుల్ ఓటర్స్, చనిపోయిన, డూప్లికేట్ , ఓటర్స్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఫామ్-7 ద్వారా తొలగిస్తున్నట్లు వివరించారు. ఓటు హక్కు ఉండి కుటుంబ సభ్యులలో ఎవరైనా చనిపోయిన వారు ఉంటే వారి బంధువులు బిఎల్ఓ లను వెంటనే సంప్రదించాలన్నారు. ఎపిక్ కార్డ్స్, షిఫ్టింగ్, పిడబ్ల్యుడి, మార్కింగ్ ఫోటో సరిగా లేకపోయినా ఫామ్ -8 ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. జగిత్యాల జిల్లాలో స్పెషల్ క్యాంపెయిన్ డే ఓటర్స్ లో స్పందన లభించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యా ల ఆర్డిఓ. నరసింహమూర్తి, రూరల్ తశీల్దార్, బిఎల్ఓ లు మరియు బిఎల్ఓ సూపర్ వైజర్ పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణంలో మార్కెట్ వెనుక గల పురాతన శ్రీ లక్ష్మినృసింహ ఆలయంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ కళ్యాణ మహోత్సవం.

# ఈనెల 6 న మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఐఓసీ బిల్డింగ్ ప్రారంభిస్తాం : హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**హుస్నాబాద్ సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మండలం కిషన్ నగర్ వద్ద నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐఓసీ) బిల్డింగ్ ను ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సందర్శించి పనులను పర్యవేక్షించారు. ఈనెల 6 వ తారీఖున రాష్ట్ర వైద్యఆరోగ్య మరియు ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా ఐఓసీ బిల్డింగ్ ను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.

# కల్లూరు ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



**కోరుట్ల రూరల్ సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):** కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు ప్రత్యేక కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ సోమ రాజేశ్వర్ మరియు ఎంఆర్ఓ ఇ. కిషన్ సందర్శించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ చనిపోయిన వారిని లిస్ట్ నుండి తొలగించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తినీ ఓటర్ లిస్టులో నమోదు చేయాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల అంజయ్య, వార్డు సభ్యులు, ఆర్ఐ లు, బూత్ లెవెల్ అధికారి సంధ్య, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో రోడ్డు ప్రమాదం ముగ్గురికి గాయాలు



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని హైవే రోడ్డుపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది పండ్ల లోడుతో ఎల్కతుర్తి నుంచి హనుమకొండకు వెళుతున్న ట్రాలీ హనుమకొండ నుంచి ఎల్కతుర్తి కి వస్తున్న ఓ ప్రైవేట్ హాస్పటల్ వ్యాన్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో క్షతగాత్రులను ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

# రాష్ట్ర ఉత్తమ ప్రధానోఉపాధ్యాయ అవార్డు గ్రహీత అంబటి వెంకట్రాజం



**కోరుట్ల రూరల్ సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):** పైడిమడుగు జెడ్పిహెచ్ఎస్ లో పని చేస్తున్న అంబటి వెంకట్రాజం రాష్ట్ర ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థుల శ్రేయస్సే తనకు ముఖ్యమని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయుటానికి అహర్నిశలు పాటు పడుతానని, విద్యార్థుల క్రమశిక్షణ, చదువు, సంస్కారము మానవతా విలువలు పెంపొందెల ప్రయత్నిస్తానని ఈ అవార్డుతో నాకు ఇంకా భాద్యత పెరిగిందని అన్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# హాలో... బుగ్గారం ఛలో... కలెక్టరేట్

## సోమవారం కలెక్టరేట్ ఎదుట "అర్ధనగ్న ప్రదర్శన"

**సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట "అర్ధనగ్న ప్రదర్శన" నిర్వహించనున్నట్లు చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. బుగ్గారం గ్రామ, మండల, ధర్మపురి నియోజకవర్గ, జగిత్యాల జిల్లా పరిధిలోని ప్రతి పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, సామాజిక కార్యకర్తలు, ఈ "ఛలో కలెక్టరేట్" కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చుక్క గంగారెడ్డి కోరారు. గత మూడున్నర ఏండ్లుగా కొనసాగుతున్న ఈ న్యాయ పోరాటాన్ని జిల్లా ఉన్నతాధికారులు రాజకీయ ప్రలోభాలకు లొంగి నీరుగార్చుతున్నారని ఆయన విమర్శించారు.

# త్రికూటేశ్వర ఆలయంలో సామూహిక కుంకుమార్చన మహోత్సవం





**భీమదేవరపల్లి సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):** శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ మంగళ శాసనాలతో ముత్తారం త్రికుటేశ్వరఆలయం (మహా మృత్యుంజయ ఆలయం) శ్రావణ మాసం లో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. అంతకు ముందు ఆలయ అర్చకులు కోటేశ్వరచార్యులు ఆధ్వర్యంలో మహా మృత్యుంజయ హెూమం, లక్ష్మీపూజ వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, శ్రావణ మాసంలో లక్ష్మీ కటాక్షంతో పాటు, మాంగల్య బలం పెరుగుతు ందని అన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ ప్రవచనం, బొట్టు పెట్టు కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామోజు రామ్మోహన్ దంపతులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# వన్ నేషన్..వన్ ఎలక్షన్ చర్చ..!

నిప్పులేనిదే పొగరాదంటారు. జమిలి ఎన్నికలు సాధ్యం కాదని మొన్నటికి మొన్న ఓ కేంద్ర మంత్రి ప్రకటించాక అంతా ఊపిరి పీల్చుకున్నారు. విపక్షాలు అయితే అది సాధ్యం కాని పని అని మిన్నకున్నారు. కానీ అనూహ్యంగా మళ్లీ ఈ అంశం తెరపైకి రావడం చూస్తుంటే మోడీ ఎంతబలంగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఒకేదేశం ఒకే ఎన్నిక అన్నది మోడీ నినాదం. అంతేకాదు. ఆయన కోరిక. ఇందులో తప్పేమీ లేదు. తపపకుండా దేశంలో అదేపనిగా ఎన్నికలు నిర్వహించకుండా ఒకే దఫాలో నిర్వహించడంలో తప్పు లేదు. మన రాజకీయ నాయకులు జీవితమంతా ఎన్నికలతో గడవాలని కోరుకుంటారు. ఎలక్షన్లు, కలెక్షన్లు అన్న మాదిరిగా సాగిపోవాలని అనుకుంటున్నారు. అందుకే వారు వ్యతిరేకిస్తారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ఏర్పాటు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో జమిలి ఎన్నికల అధ్యయనంపై కమిటీ వేయడం అన్నీ వేగంగా జరిగిపోయాయి. అంటే జమిలిపై తప్పకుండా ఓ నిర్ణయం తీసుకుంటారని అనుకోవాలి. జమిలి ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటే...ఇప్పటి వరకు ఎన్నికలు జరిగిన రాష్ట్రాలను ఏవిధంగా పరిగణిస్తారన్ది ముఖ్యం. అలాగే త్వరలో అంటే 2024లో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఎలాంటి పరిస్తితులు ఉండబోతుననాయో స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఓ మంచి పనిచేయాలని అనుకున్నప్పుడు కొంత నష్టం భరించకా తప్పదు. మొత్తంగా దేశ రాజకీయాలకు, ప్రజాస్వామ్యానికి సంబంధించి అతి కీలకమైన నిర్ణయాలను తీసుకోవడానికి బీజేపీ సిద్ధం అవుతోందని తాజా పరిణామాలను బట్టి అంచనా వేయవచ్చు. ఈ చర్చ ఇలా ఉండగానే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ఎజెండాను ఇంత వరకూ బహిర్గత పర్చలేదు. త్వరలో చెబుతామంటున్నారు. అదేమిటన్నది స్పష్టత రావాల్సి ఉంది. కానీ జరుగుతున్న పరిణామాలు చూస్తే.. ఖచ్చితంగా జమిలీ ఎన్నికల నిర్ణయం జరగబోతోందన్న అభిప్రాయం ఎక్కువ మందిలో వినిపి స్తోంది. దీనికి కారణం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తో జమిలీ ఎన్నికలపై కమిటీ వేయడం ..

పార్లమెంట్ సమావేశాల కంటే ముందే నివేదిక ఇవ్వాలని సూచించడం ఓ సూచికగా కనిపిస్తోంది. కానీ అంతకు మించి దేశం ఆశ్చర్యపోయే నిర్ణయాలు ఉంటాయన్న చర్చ కూడా జరుగుతోంది. కేంద్రం ఏ మార్పులు తీసుకు రావాలనుకుంటున్నా.. ప్రజాస్వామ్యంలో కీలక మార్పులు రానున్నాయి. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన మార్పు వస్తుంది. ఇది దేశానికి మంచిదా కాదా అన్నది.. బిల్లులు పెట్టిన తర్వాత ఎలాగూ దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. కానీ కేంద్రం ఏం చేయాలనుకుంటే అది చేయ గలుగుతుంది. ఎందుకంటే అధికారం కేంద్రం చేతుల్లో ఉంది.

ఒక వేళ ప్రజావ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటే బీజేపీ మూల్యం చెల్లించుకుంటుంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తేదీలను ప్రకటించిన తర్వాత ఢిల్లీలో ఓ రకమైన రాజకీయ వాతావరణం ఏర్పడింది. దీనికి ముందు జి-20 దేశాల సదస్సు ఢిల్లీలో జరగబోతోంది. భారత్ వేదికగా జరుగుతున్న ఈ సమావేశంలో పాల్గొనడానికి మహామహులు వస్తున్నారు. అందేకే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు అని కేంద్రం ప్రకటన చాలా మందిని ఆశ్చర్య పరిచింది. వెంటనే వన్ నేషన్ -వన్ ఎలక్షన్ తెరపైకి వచ్చింది. మాజీ రాష్ట్రపతి కోవింద్ ఆధ్వర్యంలో 18 మంది సభ్యులతో కమిటీ..సెప్టెంబర్ 17వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశం. దీనిపై ఢిల్లీతోపాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. రామ్‌నాథ్ కోవింద్ తో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా భేటీ కావడం కూడా చకచకా జరిగిపోయింది. ఏం జరిగిందో తెలియ కున్నా బీజేపీ అనుకూల పక్షాలన్నీ జమలీ ఎన్నికలకు మద్దతుగా మాట్లాడటం ప్రారంభించాయి. అధికారులంతా ఢిల్లీలోనే ఉండాలని కేంద్రం ఆదేశాలు కూడా ఇచ్చిందని సమచారాం. కేబినెట్ కార్యదర్శులు, వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు అందరూ ఢిల్లీలోనే ఉండాలని..

రాష్ట్రాల పర్యటనలు రద్దు చేసుకోవాలని.. మిగతా అన్ని పనులు రద్దు చేసుకుని వెంటనే ఢిల్లీకి వచ్చేయాలని కేంద్రం ఆదేశించింది. ప్రధాన మంత్రి కార్యాలయం అనుమతి లేకుండా ఏ శాఖ కార్యదర్శి ఢిల్లీ వదిలి వెళ్లరాదంటూ హుకూం జారీ చేసింది. ప్రత్యేక సమావేశాల్లో కీలక బిల్లులను తీసుకురానున్నందున అధికారులపై ఈ ఆంక్షలను విధించినట్లు తెలుస్తోంది. లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజాధనం ఆదా అవుతుందని.. ఎన్నికల నుంచి పరిపాలనా దృష్టిని అభివృద్ధిపై మళ్లించవచ్చని లా కమిషన్ ఇప్పటికే సూచించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల దేశం నిరంతరం ఎన్నికల ప్రక్రియలో ఉండకుండా నిరోధించవచ్చు. అందువల్ల పరిపాలన దృష్టి అభివృద్ధి పైనే ఉంటుందని లాకమిషన్ నివేదిక సూచించింది. కానీ ప్రస్తుత రాజ్యాంగ చట్టంలో వన్ నేషన్.. వన్ ఎలక్షన్ నిర్వహించడం సాధ్యం కాదని కూడా కమిషన్ నివేదికలో పేర్కొంది. ఇది జరగాలంటే రాజ్యాంగంలో సవరణ అవసరం అని తెలిపింది. అందుకే రాజ్యాంగ సవరణల బిల్లును ప్రవేశపెడతారని వార్తలు వస్తున్నాయి. అయితే జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు అధికరణలను సవరించాల్సి ఉంటుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభలో వెల్లడించారు. అయితే ఆ సవరణల కోసమే సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనుందనే వాదన వినిపిస్తోంది. ఈ సమావేశాల్లో రాజ్యాంగంలోని ఐదు అధికరణలను సవరించి..జమిలి బిల్లు తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయని ఎక్కువ మంది నమ్ముతున్నారు. మొత్తంగా జమిలి ఎన్నికలు, మహిళా బిల్లు, కామన్ సివిల్ కోడ్ వంటి కీలకమైన నిర్ణయాలపై చర్చ జరుగుతోంది. ఇందులో ఏది నిజం..ఏది అబద్ధం..ఏమి జరగబోతు న్నదన్నది త్వరలో స్పష్టం కానున్నది

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం



"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్


## ఏదైనా ఓపికతోనే సాధ్యం...



ప్రభుత్వ పాఠశాలలో చదివే సురేష్ కడు నిరుపేద. 10వ తరగతి లో ప్రధమ శ్రేణిలో పాస్ అయ్యాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల పై చదువులకు వెళ్లలేదు. ఊర్లోనే ఉంటుండేవాడు. చిన్న చితక పనులు చేస్తూ కుటుంబానికి చేదుడువాదోడుగా సహాయ పడేవాడు. సంపాదించిన ఆ చిన్నపాటి ఆదాయంతో కుటుంబం గడవడం కష్టంగా మారింది. తల్లిదండ్రులు ముసలి వారు కావడంతో భారమంతా సురేష్ పైననే పడింది. ఏలాంటి ఆస్తిపాస్తులు లేక పోవడంతో పట్నం పట్నం వెళ్లి ఏదైనా ఉద్యోగం చేయాలని అనుకున్నాడు. పట్నంలో షాపు షాపు తిరిగాడు. పాపం అతనికి ఎక్కడ పని దొరకలేదు. పట్నంలో కొత్త వారికి పని దొరకడం అంత సులువు కాదు. షాపులో పని దొరకాలంటే తెలిసినవారు పరిచయమై ఉండాలి. కొత్త వారికి పని ఇవ్వాలంటే షాప్ ల యజమానులు నమ్మేవారు కాదు . కానీ ఇతనికి తెలిసిన వారు పట్టణంలో ఎవరూ లేరు. అయ్యో దేవుడా అంటూ నిరాశ పడి ఏమి చేయాలో తోయక కూర్చున్నాడు. పొద్దు వంగినంక లేచి పన్ని కొరకు వెతకడం చేశాడు. ఖాళీగా ఉన్న ఒక బట్టల షాపు వద్దకు వెళ్లాడు. అయ్యా నాకు పని ఇప్పించండి. మాది చాలా పేద కుటుంబం అని ప్రదీయపడ్డాడు. యజమాని సురేష్ వైపు చూస్తూ బీనాకే పని పాట లేక ఖాళీగా కూర్చున్నాను. పొద్దున్నుంచి అర్ధ రూపాయి గిరాకి లేదు. నీకు ఎట్లా నేను పని ఇచ్చేది? అని చెప్పిండు. సురేష్ తన కుటుంబ నేపథ్యాన్ని మరొకసారి ఎంతో ఆర్ధంగా చెప్పాడు. షాపు యజమాని చాలా ఓపికతో విన్నాడు. కూర్చోమని సురేష్ తో మాట ముచ్చట పెట్టాడు. పొద్దుటి నుండి అన్నం తినలేకపోవ డం వల్ల సురేష్ మొఖం గుంజుక పోయింది. షాపు అతను మధ్యాహ్నం భోజనం తెప్పించి తినమన్నాడు. బిడియపడి సురేష్ వద్దని వారించినా బలవంతంగా భోజనం చేయించాడు. కుటుంబం గురించి అతని వ్యక్తిత్వం గురించి మరికొంత తెలుసుకున్నాడు. కుర్రోడు మంచివాడే అని తన మనసులో అనుకున్నాడు షాపు యజమాని.

పొద్దు గూకుతుంది. మసక మసక చీకటి పడింది. సురేష్ లేచి సార్ నేను ఇక వెళ్తాను అన్నాడు. బాబు నీకు పని కావాలా? వద్దా? పని కావాలంటే షాపు మూసే వరకు ఉండు. లేకుంటే పని వద్దనుకుంటే వెళ్లిపో షాపు యజమాని చెప్పాడు. లేదండి మా ఊరికి వెళ్లాలి. చీకటి పడింది. దయచేసి అనుమతించండి అని కోరాడు. షాప్ యజమాని గల్ల పెట్టెలో నుండి ఆరోజు కూలి డబ్బులు ఇచ్చి వెళ్ళమన్నాడు. సురేష్ ఆశ్చర్యపోయాడు. నేను ఏ పని చేయలేదు. నాకు డబ్బులు వద్దులెండి అని సురేష్ అన్నాడు.

## సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబాన్ని చిత్రించిన కథ మహాదేవుని కల



సాంబయ్యా... నువ్వు ఏ పని చెప్పిన చేస్తా... నాకో ఎకురం భూమి ఇప్పియ్యవా.. అందులో నాగలి దున్నుత. పంటలు దీస్త. అచ్చం నాగపూర్ మార్కెట్లో చూసినటువంటి గోబిపూలు పండిస్త మహదేవ్ మాటలు. బ్రాహ్మణ పుట్టుక పుట్టి యజ్ఞోపవీతం వేసుకొని- చచ చదువు రాదాయే, పోనీ కులవిద్య కర్మకాండ మంత్రం రాదాయే, గాయత్రీ ఎరుగవైతివి మహదేవ్ ను ఉద్దేశించిన మాటలివి. అల్లం రాజయ్య గారి మహదేవుని కల కథలోని మాటలివి. అల్లం రాజయ్య అంటేనే నక్సలైట్ ఉద్యమాల గురించిన సాహిత్యం అని అందరికి తెలుసు. కానీ సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలోని బాధలు, గాధలు, కష్టాలు, కన్నీళ్ల గురించి కూడా కథలు రాశారు అనేది చాలా మందికి తెలియదు. మహదేవుని తండ్రి కిష్టయ్య. కిష్టయ్య ఊరు మంథని పక్కన ఉన్న ఒక పల్లె. కిష్టయ్య కు నలుగురు కొడుకులు. నలుగురు బిడ్డలు. కొడుకులను చదివించి నాడు. బిడ్డలను చదివించి నాడు. బిడ్డలకు పెండ్లిచేసి నాడు. కొడుకులను ఉద్యోగంలో చేర్పంచినాడు. ఫలితంగా వారసత్వంగా వచ్చిన ఇరువయి ఎకురాల భూమి అమ్ముడు పోయింది. కిష్టయ్య కుటుంబం మంథని కి వలస వెళ్ళింది. చిన్న కొడుకు మహదేవ్ పదోతరగతి ఫెయిల్. కిష్టయ్య ఎన్ని దెబ్బలు కొట్టిన మహదేవ్ పదోతరగతి దాటలేదు. చదువబ్బని మహదేవ్ ఏ పని చేసిన పర్వాలేదు. కానీ భూమి దున్నకూడదన్నది కిష్టయ్య కోరిక. నాగపూర్ లోని బ్యాంకు లో ప్యూన్ ఉద్యోగంలో చేర్పించాడు కిష్టయ్య. ఆ పని మహదేవ్ కు నిర్బంధపు పనిగా అనిపించింది. ఒక రోజు ఇరువయి వేయిల రూపాయల బ్యాంకు సొమ్ము గల బ్యాగుతో కూరగాయల మార్కెట్ లో గోబిపూలను బేరం ఆడుతుండగా ఎవరో బ్యాగు కొట్టేశారు. దాంతో ఉద్యోగం పోయింది. తిరిగి ఊరికి వచ్చినాడు. భూమి అమ్మిన తండ్రిని కొట్టినాడు మహదేవ్. భూమి కొన్నవాళ్లను కొట్టినాడు మహదేవ్. మహదేవ్ కు పిచ్చిలేచిందని పిచ్చాసుపత్రిలో చేర్పించారు. తాను పిచ్చోన్ని కాదని ఎంత మొత్తుకున్న ఎవరు పట్టించుకోలేదు. ఆరోగ్యవంతమైన మనిషిని కొద్ది కొద్దిగా ఎలా చంపవచ్చో రెండేండ్లు అలా చంపబడ్డాడు మహదేవ్. పల్లెలో ఉండి వ్యవసాయం చేసినప్పుడు ఇంట్లో తీరొక్క పంట దినుసులు ఇంటి నిండ ఉండేవి. కొట్టంలో బర్రెలు, ఆవులు, లేగదూడలు ఉండేవి. ఇంట్లో పాలు, పెరుగు నెయ్యి ఎల్లప్పుడు ఉండేది. పనివారితో ఇల్లు ఎప్పుడు సందడిగా ఉండేది.పంచాంగం చూపించు కోవడానికి ఇంటికి ఎప్పుడు ఎవరో ఒకరు రావడంతో ఇల్లు ఎప్పుడు కోలాహలంగా ఉండేది. ఇవన్నీ చూసిన మహదేవ్ కు వ్యవసాయం చేయాలనే వెర్రి పట్టుకుంది. మనిషి తనకు నచ్చిన పద్ధతిలో బతకడం సమాజానికి ఇష్టం లేదు. పిచ్చాసుపత్రి నుంచి వచ్చిన మహదేవ్ ప్రతి రోజు మంథని నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న పల్లెలో అమ్ముకున్న ఇంటికి నడిచి వెళ్లి గతంలోని పరిస్థితులను ఊహించుకోవడం, తనది కాని పొలం దగ్గరికి వెళ్లి పొలం చుట్టు తిరిగి పొలానికి నీళ్లు పెట్టడం,పెద్ద బావిలో స్నానం చేసి ఇంటికి వెళ్లడం. మార్గ మద్యలో గతంలో తమకు పాలేరుగా ఉన్న సాంభని ఇంటికి వెళ్లి వ్యవసాయం గురించి మాట్లాడిన సంఘటనలు చదివితే హృదయం బరువెక్కుతుంది. ఒక రోజు పోలీసులు మహదేవ్ ను పట్టుకొని నీది ఏ దళం చెప్పు అంటూ చిత్రహింసలు పెట్టే సంఘటణ కంటతడి పెట్టిస్తుంది. మహదేవ్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నిందెవరో తెలిసిన ఏమి చేయలేని నిస్సహాయత ఈ కథలో కనిపిస్తుంది. సమాజ హితాన్ని కోరుకునే బ్రాహ్మణులకు కూడా బాధలుంటాయని, గాధలుంటాయని, కష్టాలు, కన్నీళ్లుంటాయని మహాదేవుని కల కథ చదివితే అర్థం అవుతుంది. ఇంత మంచి కథను అందించిన అల్లం రాజయ్య కు ధన్యవాదాలు.



**నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్**
**హన్మాజిపేట - జగిత్యాల ఫోన్ : 9989142403**

## పాత్రికేయ కురువృద్దులు నండూరి

### సెప్టెంబర్ 3...నండూరి రామమోహనరావు వర్ధంతి



తెలుగు పత్రికలతో పరిచయం ఉన్న వారికి నండూరి రామమోహనరావు పేరు సుపరిచితమే. ఆయన సమాజం పట్ల నిబద్ధత కలిగిన సంపాదకులు. ఆయన ఎంతో మందికి గురు తుల్యులు, మార్గ నిర్దేశకులు. మరెంతో మందిని పాత్రికేయులుగా తీర్చి దిద్దిన గురువులు. పాత్రికేయునిగానే కాక, రచయితగా కూడా ప్రఖ్యాతి గాంచారు. పత్రికారంగంలో అంతటి సంగీత సాహిత్య కళా మర్మాలెరిగిన వ్యక్తి చాలా అరుదు.

నండూరి రామమోహనరావు (ఏప్రిల్ 24, 1927- సెప్టెంబర్ 3, 2011) తెలుగు పాత్రికేయరంగ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన మేధావి. చాలాకాలం ఆంధ్రజ్యోతి పత్రిక సంపాదక బాధ్యతలు నిర్వహించారు. అనే పత్రికలో, ఆంధ్రపత్రిక లోనూ 1940 వ దశకంలో అయన రచనలు ఎన్నో ప్రచురింప బడ్డాయి. ఆయన ప్రముఖ రచనలు. సామాన్య జనాలకు సైన్సు విషయాలను పరిచయం చేయడంలో నండూరి కృషి మరవ లేనిది. అయన ఆంధ్రపత్రికలో మార్క్ ట్వేయిన్ నవలలకు తెలుగు అనువాదాలు కూడా చేసారు. దశాబ్దాల క్రితం నండూరి ఆంధ్రవార పత్రికలో పిల్లల కోసం రాబర్ట్ లూయీ స్టీవెన్సన్ కాంచన ద్వీపం, మార్క్ ట్వేన్ టామ్ సాయర్, హకల్ బెరీ ఫిన్, రాజూ పేద, విచిత్ర వ్యక్తి అనువాద రచనలు ఆకట్టు కునేవి. అనువాదం కూడా మరో భాష నుంచి అనువాదాన్ని చేసినట్లు కాకుండా తెలుగులో అచ్చు స్వీయ రచనలానే వుండేది. ఆంధ్రపత్రిక ద్వారా ఆయన జర్నలిస్టు జీవితం ప్రారంభించి, 1948 నుంచి 1960 వరకు ఆయన ఆంధ్ర పత్రికలో పనిచేశారు. 1960లో సహ సంపాదకులుగా 'ఆంధ్రజ్యోతి'లో కాలూనారు.1960 నుంచి 1994 దాకా దాదాపు మూడున్నర దశాబ్దలు ఆయన 'ఆంధ్రజ్యోతి'లో రచనా జైత్ర యాత్ర కొనసాగించారు. ఆయన సంపాదకీయ రచనా వైశిష్ట్యం పాఠకులపై చాలా ప్రభావం చూపేది. తొలినాళ్లలో సంపాదకులు నార్ల వెంకటేశ్వర రావుతో కలసి పని చేశారు. నార్ల తర్వాత 1980 లో నండూరి 'ఆంధ్రజ్యోతి' సంపాదకులుగా పూర్తిస్థాయి బాధ్యతలు భుజ స్కందాలపై వేసు కున్నారు. ఆయన 1962, 1978, 1984, 1992 లలో అమెరికాలో, 1982లో రష్యా లోను పర్యటించారు. ఆరు దశాబ్దాల కాలం గడిచినా, నండూరి నాటి పుస్తకాలకు ఆదరణ తగ్గక పోవడం విశేషం. నండూరి ఖగోళ, భౌతిక శాస్త్రాలను పరిశోధించి 'విశ్వరూపం' అనే పుస్తకం రచించారు. మానవాళి పరిణామ క్రమానికి సంబంధించిన నరావతారం, తత్వశాస్త్రాన్ని సులువుగా వివరించే 'విశ్వ దర్శనం' ఆయన కలం నుంచి జాలువారినవే. నండూరి.. సవ్యసాచి పేరుతో రాజకీయ వ్యంగ్య రచనలు, హరివిల్లు పేరుతో బాల గేయాలు, ఉషస్విని పేరిట కవితలు రచించారు. మిత్రలాభం, మిత్ర భేదం (పంచతంత్ర కథలు) పేరిట బాపు వేసిన బొమ్మలకు నండూరి మాటలను అందించారు. ఇంద్రగంటి శ్రీకాంత శర్మతో కలిసి 'మహా సంకల్పం' అనే సంకలనాన్ని వెలువరించారు. సంపాదకీయాల సంకలనం అను పల్లవి, చిరంజీవులు, వ్యాఖ్యావళి తదితరాలు ఆయన కలం నుండి జాలువారిన రచనలే. నండూరి రాసిన ఐదు పుస్తకాలను న్యూస్టూడెంట్ బుక్ సెంటర్ అధినేత బాబ్జీ ప్రచురించి 2006 మే 9వ తేదీన ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించి, ఆయనను సత్కరించారు.

ఆంధ్రపత్రికలో పని చేసే రోజుల్లో కొడవటిగంటి కుటుంబరావు, పండితారాధ్యుల నాగేశ్వరరావు, తెన్నేటి సూరి, పిలకా గణపతిశాస్త్రి వంటి దిగ్గజాలతో సాహిత్యంపై చర్చించేవారు. అలాగే ఆరుద్ర, శ్రీశ్రీ లతోపాటు 'ఆంధ్రజ్యోతి' పూర్వ సంపాదకుడు రామచంద్రమూర్తి, తదితరులతో నండూరికి సంబంధం, అనుబంధం ఉండేది. నరావతారం, విశ్వరూపం, విశ్వదర్శనం - భారతీయ చింతన, విశ్వదర్శనం - పాశ్చాత్య చింతన, అనుపల్లవి (ఆంధ్రజ్యోతి సంపాదకీయాల సంకలనం), చిరంజీవులు (ఆంధ్రజ్యోతి సంపాదకీయాల సంకలనం), వ్యాసావళి (ఆంధ్రజ్యోతి సంపాదకీయాల సంకలనం), అక్షరయాత్ర (సాహిత్య, సాహిత్యేతర వ్యాస సప్తతి), ఉషస్విని (కవితా సంపుటి), చిలక చెప్పిన రహస్యం (పిల్లల నవల), మయూర కన్య (పిల్లల నవల), హరివిల్లు (పిల్లల గేయాలు) వంటి రచనలు చేసారు. అభినందన (హైదరాబాదు) సంస్థ నుంచి ముట్నూరి కృష్ణారావు అవార్డు (1988), జూలూరి నాగ రాజారావు (హైదరాబాదు) స్మారక అవార్డు (1989), మద్రాసు తెలుగు అకాడెమీ "ఉగాది వెలుగు" అవార్డు (1989), కళాసాగర్ (మద్రాసు) అవార్డు, అభిరుచి (ఒంగోలు) సంస్థ వారి "పాత్రికేయ రత్న" అవార్డు, "జమీన్ రైతు" వజ్రోత్సవంలో నెల్లూరి వెంకట్రామా నాయుడు స్మారక అవార్డు (1990), ఆలూరి నారాయణరావు స్మారక ట్రస్టు (విజయవాడ) వారి సి.వై.చింతామణి అవార్డు, తెలుగు యూనివర్సిటీ వారి ఆనరరీ డాక్టరేట్ (1991), అమెరికన్ తెలుగు అసోసియేషన్ వారి "శిరోమణి" అవార్డు (1992), క్రాంతి విద్యా సంస్థల (విజయవాడ) నుంచి ఉత్తమ జర్నలిస్టు అవార్డు (1994), రామకృష్ణ జైదయాళ్ హార్మోనీ అవార్డు (1994), సిద్ధార్థ కళా పీఠం (విజయవా డ) వారి విశిష్ట వ్యక్తి అవార్డు (1994), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు ఉత్తమ జర్నలిస్టు అవార్డు (1996), తెలుగు యూనివర్సిటీ వారి తాపీ ధర్మారావు స్మారక అవార్డు (1997), అప్పాజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి ప్రతిభామూర్తి అవార్డు (1998), తదితర అవార్డులు అందుకున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

## మీరు రక్తం దానం చేయడానికి అర్హులా కాదా..?

రక్త దానం అనేది చాలా ముఖ్యమైన దానం. రక్త దానం చేయడం వలన ఎన్నో ప్రాణాలు నిలబడుతున్నాయి. ఆరోగ్య వంతుడైన ఒక వ్యక్తి శరీరంలో 5 లేక 6 లీటర్ల రక్తం ఉంటుంది. అందులో నుండి 350 మిల్లీ లీటర్ల బ్లడ్ సంవత్సరంలో మూడు , నాలుగు నెలలకు ఒకసారి డొనేట్ చేయడం మంచిదే అని డాక్టర్లు చెబుతున్నారు. రక్త దానం చేయడం వలన ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడవు అని వారు అంటున్నారు. అయితే మీరు దానం చేసేది కేవలం రక్తం మాత్రమే కాదు ఒక మనిషికి ప్రాణం కూడా. కాగా అందరూ రక్తం దానం చేయడానికి అర్హులు కారు. ఈ మాట ఎందుకు అంటే... కొందరికి వారికే సరిపడా రక్తం శరీరంలో ఉండకపోవచ్చు. అలాంటి వారు రక్త దానం చేయకూడదు.హిమోగ్లోబిన్ 12 కంటే తక్కువ ఉండేవారు రక్త దానం చేయరాదు. అదే విధంగా అధికంగా మద్యం మరియు దూమపానం చేసే వారు సైతం రక్తం దానం చేయకూడదు. పచ్చబొట్టు వేసుకున్న వారు కూడా రక్త దానం చేయరాదు. పచ్చబొట్టు లేదా ట్యూటూ వంటివి వేసుకున్నవారు కనీసం 4 నెలల నుండి 6 నెలల వరకు ఎవరికి రక్త దానం చేయరాదు. యాంటీబయాటిక్స్ వాడేవారు.. అలాగే దీర్ఘకాలిక జబ్బులతో బాధపడేవారు కూడా రక్త దానం చేయరాదు. శరీరంలో ఏవైనా ఇన్ఫెక్షన్లు ఉన్నవారు అలాగే యాంటీ బయాటిక్స్ వాడుతున్న వారు కూడా రక్త దానం చేయకూడదు. ఒక వ్యక్తి శరీరం చాలా బలహీనంగా ఉన్నా..శరీరంలో హిమోగ్లోబిన్ లెవెల్స్ 12 కంటే తక్కువగా ఉన్నా రక్తదానం చేయకూడదు. ఇలాంటి పరిస్థితుల్లో, రక్త దానం చేస్తే దాతల ఆరోగ్యం దిగజారుతుంది. అందువల్ల, రక్తదానం చేసే ముందు తప్పనిసరిగా హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకోవాలి. కామెర్లు లేదా హెపటైటిస్ వంటి వ్యాదు లతో బాధపడుతున్న వారు, క్యాన్సర్ బాధితులు ఉన్నవారు కూడా రక్తదానం చేయరాదు.

ప్రజా మంటలు

రచయితలకు మనవి

సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్ధంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 లపదాలకు మించకుండా ఈమైల్ : prajamantalu@gmail.com కు పంపండి.

ఎడిటర్.

# గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు

నిజామాబాద్, : జిల్లాకు రెండో విడత గొర్రెలు రానున్నాయి. జిల్లాలోని గొల్లకుర్మలకు గొర్రెలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ నుంచి గొర్రెలను కొనుగోలు చేసి లబ్ధి దారులకు అందించనున్నారు. ఈ కొనుగోలు కోసం రాష్ట్ర, జిల్లాస్థాయిలో ప్రత్యేక బృందాలను నియమించనున్నారు. ఏపీతో పాటు మహారాష్ట్రలో గొర్రెలను కొనుగోలు చేసి అందించనున్నారు. ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న రెండో విడత లబ్ధిదారులందరికీ ఈ దఫా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు రెండో విడత కింద గొల్లకుర్మలకు గొర్రెలను అందించేందుకు సిద్ధం కావడంతో అధికారులు ఏర్పాట్ల లో నిమగ్నమయ్యారు. జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారులు గొర్రెల కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో మొదటి విడత 2017–18 ఆర్థిక సంవత్సరంలో 8522 మంది లబ్ధిదారులకు అందించారు. జిల్లాలో మొదటి విడత కింద సుమారు 120 కోట్ల వరకు గొర్రెల యూనిట్లకు వెచ్చించారు. ప్రతి లబ్ధి దారునికి 20గొర్రెలు, ఒక పొట్టేలు అందిం చారు. జిల్లాలో 2018–19 ఆర్థిక సంవత్సరంలో ఎంపిక చేసిన 9475 మంది లబ్ధిదారులకు రెండో విడత కింద గొర్రెలను అం దించేందుకు నిర్ణయించారు. వివిధ కారణాలతో గొర్రెలను 2200 మంది లబ్ధిదారులకు మాత్రమే రెండో విడత కింద ఇచ్చారు. మిగతా వారికి అప్పటి నుంచి ఇప్పటి వరకు అందించలేదు. జిల్లాలో మొదటి విడత కింద గొల్లకుర్మలకు గొర్రెలు అందించిన సమయంలో యూనిట్ కాస్ట్ లక్షా 25వేలుగా నిర్ణయించారు. లబ్ధిదారుని వాటా 25శాతం డీడీ కింద తీసుకుని 75శాతం సబ్సిడీ కింద ప్రభుత్వమే నిధులు సమకూర్చి గొర్రెల యూనిట్లను మంజూరు చేశారు. ఏపీలోని కర్నూల్, అనంతపూర్, కడప జిల్లాలతో పాటు మహారాష్ట్రలోని నాందేడ్, ఔరంగాబాద్‌తో పాటు ఇతర జిల్లాల నుంచి కొనుగోలు చేసి సరఫరా చేశారు. ఈ ఐదేళ్లలో గొర్రెల ధరలు పెరగడంతో యూనిట్ కాస్ట్ లక్షా 25వేల నుంచి లక్షా 75వేల రూపాయలకు పెం



చారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల నుంచి పెంచిన యూనిట్ కాస్ట్‌కు అనుగుణంగా లబ్ధిదారుని వాటాను డీడీల రూపంలో తీసుకుంటున్నారు. ప్రభుత్వం వివిధ కారణాలతో ఇప్పటి వరకు రెండో విడత లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయలేదు. అన్ని అనుకూలించడంతో బడ్జెట్‌లో నిధులు కే టాయించిన ప్రభుత్వం ఏప్రిల్ నుంచి లబ్ధిదారులకు యూనిట్‌లను కొని అందిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నా రు. ఇప్పటి రాష్ట్ర స్థాయిలో పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో పలు దఫాలు సమావేశాలు నిర్వహించారు. టెక్నికల్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీల ఆధ్వర్యంలో గొర్రెల యూనిట్‌లను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఏపీలోని అనంతపూర్, కర్నూల్, గుంటూర్ జిల్లాలతో పాటు మహారాష్ట్రలోని వివిధ జిల్లాల నుంచి కొనుగోలు చేసి అందించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభు త్వం విడుదల చేసే నిధులకు అనుగుణంగా గొర్రెల యూనిట్‌లను కొనుగోలు చేసి అందించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించడం మంత్రి సమీక్షలు నిర్వ హించి నిర్ణయం తీసుకోవడంతో ఈ నెలాఖరులోపు గైడ్‌లైన్స్ విడుదలచేసి వచ్చే నెల నుంచి కొనుగోలు చేపట్టనున్నారని పశుసంవర్ధకశాఖ అధికారులు తెలిపారు. గైడ్‌లైన్స్ విడుదలైన తర్వాత లబ్ధిదారులకు విడతల వారీగా అం దించే అవకాశం ఉంద ని అధికారులు తెలిపారు.

# బాలల ఆరోగ్యం.. పోషకాహారంతో అభయం

నార్నూర్, : చిన్నారులే జాతి సంపద.. రేపటి పౌరులు ఆరోగ్యంగా ఉండడం ప్రధానం. ఇదే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తున్న నార్నూర్, గాదిగూడ మండలాల్లో పోషణ లోపంతో సతమవుతున్న చిన్నారులు ఎంతో మంది ఉన్నారు. సమస్య నుంచి బయటపడేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం పంపిణీ చేయిస్తోంది. మరోవైపు ఇక్కడికి రాని వారికి ఉపయోగపడేలా ప్రభుత్వం పోషణ సంబురాలకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 20 నుంచి ఏప్రిల్ 3 వ తేదీ వరకు పక్షోత్సవాల పేరిట ఆయా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నార్నూర్ మండలంలో 154 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 343 మంది ఆరు నెలలలోపు చిన్నారులు, మూడేళ్లలోపు 2192 మంది, ఆరు ఏళ్లలోపు 2850 మంది, 391 మంది గర్భిణులు 388 మంది బాలింతలు ఉన్నారు. స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ ఆరోగ్య సమాజానికి చైతన్యం తీసుకొచ్చేందుకు 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు కొనసాగిస్తారు. ఇందులో భాగంగా పోషక లోపంతో తలెత్తే పలు అంశాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. చిన్నారులు ఎదగాలంటే విటమిన్లు, ఐరన్ సమృద్ధిగా ఉన్న పోషకాహారం తీసుకోవడం తప్పనిసరి. పాలు, నూనె ఇంకా అయోడిన్ ఉప్పు నాలుగు నెలల్లో మొదలు పెట్టి. ఆరో నెల వచ్చే వరకు రోజూ ఒక ఎరుపు రంగు ఐఎస్ఏ మాత్ర వేసుకోవాలి. వైద్యులు సూచించిన కాల్షియం మాత్రలు వేసుకోవాలి. స్వచ్ఛమైన నీటిని తాగాలి. గర్భిణులు ప్రసవానికి ముందు కనీసం నాలుగు సార్లు ఏఎస్‌సీ పరీక్షలు చేయించుకోవాలి, బిడ్డకు ఆరు నెలలు వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలి. ఆ



తర్వాత అదనపు ఆహారం ఇవ్వాలి. ఐదేళ్ల వరకు అన్ని టీకాలు క్రమం తప్పకుండా వేయించాలి. తమ బిడ్డలకు పాలు కూడా పట్టే సమయం కూడా తల్లులకు ఉండడం లేదు. డబ్బాపాలు పట్టడం ద్వారా పిల్లల్లో ఎదుగుదల లోపిస్తోంది. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ అంశంపై అవగాహన పెంచేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టులో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అయితే వారోత్సవాలతోనే సరిపెట్టకుండా తల్లిపాల ప్రాధాన్యంపై నిరంతరం అవగాహన కల్పిస్తేనే సత్ఫలితాలు ఉండే అవకాశం ఉంటుంది. చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతమేలు చేస్తాయో తెలియనిది కాదు. వీటిని తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ మేరకు ప్రయోజనాలు, వినియోగంపై చైతన్యం తీసుకు వచ్చేలా ఈ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ సారి పోషణ్ పక్షోత్సవాల్లో సదరు అంశానికి ప్రాధాన్యం ఇచ్చారు. మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# గుప్పుమంటున్న గుడుంబా?



సూర్యాపేట :అనేకమంది జీవనోపాధిగా మార్చుకుంటున్నారు. అదేవిధంగా నాటుసారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక రవాణా జోరుగా సాగుతోంది. ప్రతి రోజూ లక్షల్లో విక్రయాలు సాగుతున్నాయి. ప్రధానంగా కృష్ణా పరివాహక ప్రాంతంలో గుడుంబా తయారీ ఎక్కువగా ఉంది. సారా నియంత్రణకు ప్రభుత్వం కొన్నేళ్ల కిందట ప్రత్యేకచర్యలు చేపట్టింది. నాటుసారా తయారీ, విక్రయాలపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను గుర్తించి అధికారులతో వారికి అవగాహన కల్పించింది. గుడుంబా పునరావాస పథకం కింద జిల్లావ్యాప్తంగా సుమారు 300 మందికి అధికారులు ఉపాధి కల్పించారు. కొన్నాళ్ల పాటు జిల్లాలో సారా తయారీ, విక్రయాలు తగ్గినా ఇటీవల పెద్దఎత్తున సాగుతోంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎక్సైజ్ అధికారులు ఇటీవల దాడులు చేసి పెద్దఎత్తున నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారీకి కృష్ణానదీ పరివాహక ప్రాంతాలైన పాలకవీడు, మఠంపల్లి, చింతలపాలెం, మేళ్లచెర్వు మండలాలు కేంద్రాలుగా మారాయి. ఆ యా ప్రాంతాలతో పాటు సూర్యాపేట, చివ్వెంల, పెన్‌పహాడ్, నూతనకల్, అర్వపల్లి, మద్దిరాల, మోతె, అనంతగిరి మండలాల్లోనూ యథేచ్ఛగా సారా తయారవుతోంది. పెన్‌పహాడ్ మండలంలోని పలుతండాల్లో నాటుసారా తయారీ బట్టీలు ఉన్నట్లు సమాచారం. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు నల్లబెల్లం, పటిక జోరుగా రవాణా అవుతోంది. హైదరాబాద్ నుంచి వివిధ మార్గాల్లో జిల్లా కేంద్రానికి, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి సారా తయారీదారులకు వెళ్తోంది. అధికారుల కన్నుగప్పి బైక్‌లు, ఆటోల్లో సారా తీసుకెళ్తున్నారు. అదేవిధం గా నల్లబెల్లం విషయంలో ఆంక్షలు ఉండడంతో తెల్లబెల్లా న్ని కిరాణా దుకాణాల్లో కొనుగో లు చేసి దాని ద్వారా సారా తయారుచేస్తున్నారు. మూడేళ్ల కిందట ఎక్సై జ్ అధికారులు తెల్లబెల్లం విక్రయాలపై ఆంక్షలు విధించారు. దుకాణదారులు తెల్లబెల్లాన్ని ఎవరికి విక్రయించారో వారి పూర్తి వివరాలను ప్రతి నెలా ఎక్సైజ్ కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. ఆ సమయంలో కొంతమేర నాటుసారా తయారీ నియంత్రణలో ఉంది. అడపాదడపా నాటుసారా తయారీ కేంద్రాలపై అధికారులు దాడులు చేపడుతున్నారు. జిల్లాలో పలుమార్లు హెచ్చరించినా పెడచెవిన పెట్టి నాటుసారా తయారీ చేసి, ముగ్గురిపై గతేడాది పీడీ యాక్ట్ ప్రయోగించారు. హుజూర్‌నగ ర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలానికి చెందిన బానోతు శ్రీను, బానో తు బాలా, గరిడేపల్లి మండలానికి పేరబోయిన నాగరాజును పీడీయాక్ట్ కింద రిమాండ్‌కు తరలించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నాటుసారా తయారీ, విక్రయాలను నియంత్రించడంలో నిర్లక్ష్యం వహించిన సీఐ శ్యాంసుందర్‌ను గతేడాది ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అదేవిధంగా రాజకీయ ఒత్తిళ్లతో బైండోవర్ కేసుల్లో జరిమానాలు తక్కువగా విధించి నిర్లిప్తంగా ఉన్నందుకు సస్పెండ్ చేసినట్లు ప్రచారం సాగుతోంది.


# నాణ్యమైన వైద్యం అందిస్తున్న తెలంగాణ సర్కార్

ఖలీల్‌వాడ : తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వ దవాఖానల దశదిశ మారిపోయింది. 'నేను రాను బిడ్డో.. సర్కార్ దవాఖానకు' అనే పరిస్థితి నుంచి సర్కారు దవాఖానకే పోదాం అనే విధంగా నిజామా బాద్ జిల్లా ప్రభుత్వ దవాఖాన తయారైంది. కోట్లు ఖర్చు పెట్టి నిరుపేద ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వ దవాఖానలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చిదిద్దారు. ఇందులో నిజామాబాద్ దవాఖాన ఏడు అంతస్తులతో కార్పొరేట్ దవాఖానలకు దీటుగా తయారైంది. ఎమ్మెల్సీ కవిత, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చొరవతో కోట్లు ఖర్చుచేసి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా వందలాది ఆపరేషన్లు చేసే ప్రభుత్వ దవాఖాన అనిపించుకున్నది. ఒక్క రోజే 90 ఆపరేషన్లు చేసిన చరిత్ర ప్రభుత్వ దవాఖానకు ఉంది. అంతేకాకుండా క్యాత్‌ల్యాబ్, మోకాళ్ల చిప్పల మార్పిడి, అనేక రకాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు. ప్రైవేటు దవాఖానలో సైతం చేయలేని క్లిష్టమైన, లక్షలు ఖర్చయ్యే ఆపరేషన్లను ఉచితంగా చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. అన్ని రోగాలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉండి నిత్య పర్యవేక్షణలో ప్రభుత్వ దవాఖానలో సేవలు కొనసాగుతున్నాయి. గతంలో దవాఖానను పట్టించుకునేనాథుడే కరువయ్యారు. అలాంటిది రాష్ట్రంలో నంబర్ వన్ స్థానంలో ఉండి జాతీయ పుస్కారాలు అందుకున్న ఘనత ప్రభుత్వ దవాఖానకు ఉంది. నాణ్యతకు మారుపేరుగా నిజామాబాద్ దవాఖాన సేవలు అందిస్తున్నారు. గతంలో నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానను ఎంసీఐ బృందం సందర్శించినప్పుడు సరైన వసతులు లేకపోవడంతో వైద్యకళాశాలకు అనుమతి ఇవ్వని పరిస్థితి, కానీ.. ఎమ్మెల్సీ కవిత, మంత్రి ప్రశాంత్ రెడ్డి పట్టువదలని విక్రమార్కుడిలా ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లడి ప్రభుత్వ దవాఖానలో కార్పొరేట్ స్థాయిలో ఉండే విధంగా వసతులు కల్పించి జిల్లాకు వైద్యకళాశాలను మంజూరు చేయించారు. దీంతో దవాఖాన దశదిశ మారిపోయింది. నిత్యం రద్దీతో కిటకిటలాడుతున్నది. కరోనా సమయంలో



వైద్యులు, సిబ్బంది భయపడకుండా ప్రజల ప్రాణాలే ముఖ్యమనే విధంగా పని చేసి చూపించారు. కరోనా కన్నా ముందు దవాఖానలో సుమారు 1000కి పైగా ఓపీ ఉండేది. కానీ ప్రస్తుతం 1600 మంది ఓపీ వస్తున్నారు. ఇన్‌పేషెంట్లు(ఐపీ) సైతం భారీగా ఉండగా, అందులోనూ అధికంగా మహిళలే ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెలలో వీరే 1267 మంది ఉన్నారు. వీరిలో 40 శాతం శస్త్రచికిత్సలు చేయించుకున్న వారు కావడం గమనార్హం. జిల్లా కేంద్ర దవాఖాన ప్రసవాల్లోనూ అగ్రస్థానంలో నిలుస్తున్నది. నిత్యం పదుల సంఖ్యలో ప్రసవాలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో నార్మల్ డెలివరీల కోసం విశేషంగా కృషి చేస్తున్నారు. కొన్ని క్లిష్టమైన కేసుల్లో మాత్రమే ఆపరేషన్లు చేస్తున్నారు. చిన్నచిన్న జ్వరాల నుంచి టైఫాయిడ్ వరకు వాంతులు, కడుపు, నడుము, తలనొప్పితో చికిత్స పొందే వారితో పాటు మోకీలు మార్పిడి, కణతుల తొలగింపు వంటి అరుదైన శస్త్ర చికిత్సలు చేయించుకునే వారి వరకు ఉంటున్నారు. ముఖ్యంగా గర్భిణుల విషయంలో వైద్యులు, సిబ్బంది ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారు. వ్యాయామం చేయిస్తూ నార్మల్ డెలవరీలు చేయించేలా వైద్యులు కష్టపడుతున్నారు. వారి ఆరోగ్యనికి భరోసా కల్పిస్తున్నారు.

# ఐటీ సంస్థలు వర్క్ ఫ్రం హోం కు ముగింపు పలికినట్లేనా?




హైదరాబాద్, : గత రెండున్నరేళ్లుగా కరోనా మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తోంది. ఈ నేపథ్యంలోనే చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ఇవ్వడానికి మొగ్గు చూపాయి. కేవలం అత్యవసర సేవలు ఉండే కంపెనీలు తప్ప మిగతావన్నీ సాధ్యమైన మేరకు ఇంటి నుంచి పని చేయడానికి వీలు కల్పించాయి. సుమారుగా మన దేశంలో కరోనా అడుగు పెట్టిన నాటి నుంచి కూడా కంపెనీలు వర్క్ ఫ్రం హోమ్ ఆప్షన్ బెస్ట్ గా దానినే ఫాలో అవుతూ వచ్చాయి. అన్నీ రంగాల మాట అలా ఉంచితే ముఖ్యంగా ఐటీ రంగంలో ఉండే ఉద్యోగులకు ఆయా కంపెనీలు వర్క్ ఫ్రం హోం ఇవ్వడంతో పాటు అందుకు తగిన సౌకర్యాలను కూడా కల్పించాయి. ఇదే దారిలో దేశీయంగా ఉన్న అనేక స్టార్టప్ కంపెనీలు ఇతర సంస్థలు నడిచాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం హైదరాబాద్ లో ఉండే చాలా స్టార్టప్ కంపెనీలు ఇతర ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులను తిరిగి ఆఫీస్ నుంచి పని చేయించే విధంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో ఉన్న ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను తిరిగి ఆఫీసుకు రప్పించాలని చూస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఇటీవల తెలంగాణ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు పెట్టిన మీడియా సమావేశమే. రాష్ట్రంలో కొవిడ్ మూడవ వేవ్ ముగిసిందని ఆ సమావేశంలో ఆయన చెప్పుకొచ్చారు. అదేరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రస్తుతం వర్క్ ఫ్రం హోం చేస్తున్న ఉద్యోగులను ఆయా కంపెనీలు తిరిగి ఆఫీసులకు పిలవాలి అనుకుంటే పిలవచ్చని ఆయన సూచించారు. దీంతో ఇప్పటి వరకు వర్క్ ఫ్రం హోంతో పని కానిస్తున్న ఐటీ కంపెనీలు తిరిగి కంపెనీ నుంచి పని చేసే విధానానికి తెరపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికీ ఉద్యోగులను ఆఫీసులు పిలవడం రిస్క్ తో కూడుకున్నది అయినా కానీ ఇందుకు తగిన జాగ్రత్తలు కూడా ఆయా కంపెనీలు పాటించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కరోనా మహమ్మారి దేశంలో విలయ తాండవం చేసినప్పుడు అనేక కంపెనీలకు వర్క్ ఫ్రం హోం బెస్ట్ ఆప్షన్ గా కనిపించింది. దీంతో అనేక కంపెనీలు ఇందుకు తగ్గట్టుగా పని విధానాన్ని మార్చుకున్నాయి. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. దేశంలో పాజిటివిటీ రేటు కూడా బాగా తగ్గింది. ఇంకా తెలంగాణలో అయితే భారీగా పడిపోయింది.

దీంతో ఉద్యోగులను ఆఫీస్ నుంచి పనిచేయించడానికి కంపెనీలు ఆలోచనలు చేస్తున్నాయి. ఇప్పటికే హైబ్రిడ్ విధానాన్ని పాటిస్తున్న చాలా కంపెనీలు ఈ ఏడాది జనవరిలో ఉద్యోగులను ఆఫీస్ కు పిలవాలని భావించాయి. కానీ అదే సమయంలో దేశవ్యాప్తంగా ఒమిక్రాన్ అడుగు పెట్టింది. దీంతో కేసుల సంఖ్య కేవలం వారం రోజుల్లోనే భారీ స్థాయిలో పెరిగాయి. వ్యాప్తి కూడా ఎక్కువ ఉండడంతో నాడు తీసుకున్న నిర్ణయాన్ని ఆయా సంస్థలు పునరాలోచించి వెనకడుగు వేశాయి. ఈ నేపథ్యంలోనే వర్క్ ఫ్రం హోం మరోమారు పొడిగించాయి. ఇలా ఆ నాడు ఆఫీసుకు పిలవాలి అని భావించిన కంపెనీలు అన్నీ కూడా నేడు ఉద్యోగులను వెనక్కి పిలిపించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి.

## పూర్వ వైభవం కోసం..

ప్రభుత్వ రంగంలోని ఎయిరిండియాను 69 సంవత్సరాల తర్వాత మళ్ళీ టాటా సన్స్ సంస్థకు కేంద్రం అప్పగించింది. ఎయిరిండియా గడిచిన కొన్ని సంవత్సరాలుగా నష్టాలతో నడుస్తోంది. యూపీఏ హయాంలోనే ఎయిర్‌లైన్స్‌ని ఎయిరిండియాలో విలీనం చేసి ఒకే సంస్థగా నడుపుతున్నారు. అయితే, ఈ సంస్థ నష్టాల ఊబిలో కూరుకుని పోవడం వల్ల వంద శాతం వాటాలను ప్రైవేట్ సంస్థకు అప్పగించడం మినహా గత్యంతరం లేదన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. టాటాగ్రూపు టాటా ఎయిర్ లైన్స్‌ని 1938లో ప్రారంభించింది. 1953లో దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. మళ్ళీ టాటా సంస్థకే ఎయిరిండియాను అప్పగించడం చరిత్రలో కీలక ఘట్టం. అప్పుడు ఎలాంటి ఉద్వేగ సన్నివేశాలు చోటు చేసుకున్నాయో ఇప్పుడూ అలాంటి సన్నివేశాలే చోటు చేసుకున్నట్టు ఆ సంస్థతో అనుబంధం ఉన్న వారు తెలియజేశారు. టాటా గ్రూపు అనుబంధ సంస్థ ట్యాలెస్ గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన వేలంలో ఎయిర్ ఇండియాను 18వేల కోట్ల రూపాయిలకు సొంతం చేసుకుంది. 2,700 కోట్ల రూపాయిలు నగదు రూపంలో చెల్లించింది. మిగిలిన సొమ్మును రుణాల రూపంలో చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది. దేశంలో టాటా గ్రూపు వైమానిక రంగంలో నెలకొల్పిన రికార్డులు అపూర్వమైన. అంతర్జాతీయ ప్రమాణాలకు తగినట్టుగా టాటా ఎయిర్‌లైన్ విమాన సర్వీసులను నడిపింది. ఇప్పుడు మళ్ళీ పూర్వ వైభవాన్నితెచ్చేందుకే ఈ సంస్థను టేకోవర్ చేసినట్టు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తెలియజేశారు. ఈ సంస్థ నిర్వహణను రతన్ టాటా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారనీ, ఈ సందర్భంగా ఉద్యోగులు, పైలట్లు, అధికారులందరికీ ప్రత్యేక సందేశం ఇచ్చారనీ ప్రయాణీకులకు సంతృప్తికరమైన టాటా కంపెనీ వ్యవస్థాపకుడు జేఆర్‌డీటా టా 1938లో సింగిల్ ఇంజన్ విమానాన్ని ప్రస్తుతం పాక్‌లో ఉన్న కరాచీ నుంచి ముంబాయికి తానే స్వయంగా నడిపారు.

# పేదల జీవితాలపై మట్కా పంజా

మెట్‌పల్లి,:రూపాయికి పది, పదికి వంద, వందకు వెయ్యి.. ఇలా ఎంత పెడితే అంతకు పదింతలు డబ్బు వస్తుందని ఆశ చూపెడుతున్న 'మట్కా' ఆట జగిత్యాల జిల్లాలో గుట్టు చప్పుడు కాకుండా సాగుతోంది. యు వకులు, కూలీలు జూదంతో ఉన్నదంతా పోగొట్టుకుంటున్నారు. రూ.5 నుంచి రూ.10ల వడ్డీకి అప్పు చేసి మట్కా ఆడుతున్నారు. అప్పులు తీర్చలేక గతంలో కొందరు ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ఒకప్పుడు 'బ్రాకెట్' ఆటగా పేరొందిన మట్కా ప్రస్తుతం జగిత్యాల జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతోంది. కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ పట్టణాలతో పాటు పలు మండలాల్లో జోరుగా నడుస్తోంది. పోలీసులకు దొరక్కుండా ఏజెంట్లు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీరికి కొందరు పోలీ సులు సహకరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ముంబై, పుణే, నాగ్‌పూర్, ధర్మాబాద్, వర్లి ప్రాంతాలు ప్రధాన కేంద్రాలకు అనుబంధంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, పె ర్కిట్ అ డ్డాలుగా జగిత్యాల ఏజెంట్లు గుట్టుచప్పుడు కాకుండా మట్కా వ్యాపారం కొనసాగిస్తున్నా రు. పగలు కళ్యాణ్, రాత్రి ముంబై ఆటలు నడుస్తున్నాయి. కళ్యాణ్‌కు మధ్యాహ్నం 2 గంటల దాకా ఆయా నంబర్లపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సబ్ ఏజెంట్ల ద్వారా మా త్రమే బెట్టింగ్ కు సంబంధించిన డబ్బులు తీ సుకుంటుంటారు. ముంబై అనే మట్కాకు సంబంధించిన నంబరును, డబ్బులను రా త్రి 8 గంటల దాకా తీసుకుంటుంటారు. గతంలో రహస్యంగా కాగితం చిట్టీలపై నంబర్లతో సాగిన మట్కా దందా సాంకేతికత పెరగడంతో నేడు గుట్టుచప్పుడు కాకుండా సాగుతోంది. ప్రస్తుతం చి ట్టీలతో కాకుండా సెల్ ఫోన్లలో, వాట్స్ ఆప్ మెసేజ్ ల ద్వారా ఆన్‌లైన్ లో ఆడుతున్నారు. డబ్బులు సైతం ఆన్ లైన్ ద్వారానే చెల్లింపులు జరుగుతున్నాయి మట్కా నిరంతరం కొనసాగుతున్నా పోలీ సులు ఆవైపు పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. మట్కా నిర్వాహకులపై నిఘా లేకపోవడంతో వారు ప్రధాన చౌరస్తాలలో తమ పని కానిచ్చేస్తున్నారు. కోరుట్లలోని అల్లమియ్య గుట్ట, యేఖిన్ పూర్, పాత బ స్టాండ్, గోదాం, స్టేడియం, ఐలాపూర్ రోడ్డు, మెట్‌పల్లి పట్టణంలోని అంగడిబజార్, చావిడి చౌరస్తా, కొత్త బస్టాండ్ పరిసరాలు, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ప్రధా నంగా మట్కా కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం. దీంతో పాటు పలు వార్డుల్లో మట్కా సబ్ ఏజెంట్లు తిరిగి ఎవరికీ అను మానం రాకుండా డబ్బులు సేకరించి నిర్వా హకులకు అప్పగించి కమీషన్లు పొందుతు న్నట్లు తెలుస్తోంది. మట్కా దాందాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. నిర్వాహకులు, ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. జూదానికి అలవాటుపడి ఆర్థికంగా నష్టపోవడంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి. చట్ట వ్యతిరేక కా ర్యకలాపాలు నిర్వహిస్తే ఎంతటివారైనా కఠి నంగా వ్యవహరిస్తాం. జూదం నిర్వహిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

# చెరుకు సాగుకు రైతులు దూరం

వనపర్తి :ప్రభుత్వ రాయితీతో ఏర్పాటైన షుగర్ ఫ్యాక్టరీ నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో పాలమూరు జిల్లా రైతులు చెరుకు సాగుకు దూరమవుతున్నారు. కరువు జిల్లాగా పేరున్న పాలమూరులో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం భారీగా రాయితీలు ప్రకటించింది. ఇందులోభాగంగా వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ రైతులకు ఉపయోగపడడం లేదన్న విమర్శలున్నాయి. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడంతో పాటు ఫ్యాక్టరీ నిర్వహణపై చేతులెత్తేస్తోంది. నష్టాలు వస్తున్నాయంటూ మూసి వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తకోట మండలం రామకృష్ణాపురం, అప్పరాల శివారులో 150 ఎకరాల విస్తీర్ణంలో షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం అనుమతించింది. ఇం దుకు రూ.100 కోట్ల వరకు ఖర్చు కాగా, అందులో సగం సబ్సిడీ కింద మంజూరు చేసింది. అట్టహాసంగా షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించిన యాజమాన్యం ఆ తర్వాత విస్తీర్ణం తగ్గిస్తూ వస్తోంది. 6 లక్షల టన్నుల క్రషింగ్ కెపాసిటీ గల షుగర్ ఫ్యాక్టరీ ప్రస్తుతం 1.50 లక్షల టన్నుల క్రషింగ్ కే పరిమితమైంది. ఉమ్మడి జిల్లాలో గతంలో 20 వేల ఎకరాల సాగువిస్తీర్ణం ఉండగా, ప్రస్తుతం 8 వేలకు పడిపోయింది. దీంతో జహీరాబాద్ ప్రాంతం నుంచి చెరుకును తెప్పించి, ఇక్కడి చెరుకుతో కలిపి ప్రతి ఏటా 3 లక్షల టన్నులు క్రషింగ్ చేస్తున్నారు. చెరుకు విస్తీర్ణం పెరిగితే కంపెనీకి లాభాలు వస్తాయి. దీంతో రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. కంపెనీ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు లాభాలు రాకపోవడంతో టన్నుకు రూ.3,257 మాత్రమే ఇస్తున్నారు. టన్నుకు రూ.5,550 చెల్లించాలని రైతులు చాలా కాలంగా పోరాడుతున్నారు. చెరుకు పండించే రైతులు పంట కోత సమయంలో తిప్పలు పడుతున్నారు. మహారాష్ట్ర, కర్నాటక, ఏపీ ప్రాంతాలకు చెందిన కూలీలను ఫ్యాక్టరీ యాజమాన్యం రప్పించి కోత పనులు చేయిస్తున్నారు.

# రహదారి విస్తరణకు కొలతలు



వేములవాడ: ఆధ్యాత్మిక పట్టణమైన వేములవాడలోని రాజన్న ఆలయం ముందు ప్రధాన రహదారి విస్తరణ పనులకు మోక్షం లభించనున్నది. దశాబ్దాలుగా పట్టణంలోని రాజన్న ఆలయం ముందు రోడ్డు విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ విస్తరణకు మాత్రం నోచుకోవడం లేదు. అధికారులు ఈసారి కొలతలు వేస్తుండటంతో పనులు ముందుకు సాగే అవకాశం ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. గత నాలుగు రోజులుగా టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీఏడీఏ), రెవెన్యూ, ఆర్అండ్‌బీ, మున్సిపల్ సర్వే అధికారులు రాజన్న ఆలయం ముందు రోడ్డులో విస్తరణ పనుల్లో భాగంగా కొలతలు వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే వేములవాడ చుట్టూ బైపాస్ రహదారుల విస్తరణ జరిగినప్పటికీ రాజన్న ఆలయం ముందు విస్తరించలేదు. దీంతో రాజన్న ఆలయానికి రోజూ వచ్చే భక్తులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలతో నిత్యం వీధులు రద్దీగా ఉంటున్నాయి. ఏదేని పర్వదినాల్లో స్వామివారి దర్శనానికి రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు, వాహనాలు పోటెత్తడంతో రోడ్లన్నీ పద్మవ్యూహాన్ని తలపిస్తుంటాయి. ఇంత రద్దీగా ఉండే వేములవాడ పట్టణంలోని రహదారుల విస్తరణ దశాబ్దాలుగా ప్రతిపాదనలకే పరిమితమైంది. దీంతో భక్తులతోపాటు స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆలయం ముందు రోడ్డు విస్తరించి అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనకు కూడా దశాబ్దాలుగా మోక్షం లభించడం లేదు. మొదటి విడతలో మూలవాగు వంతెన నుంచి రాజన్న ఆలయం వరకు 80 అడుగులతో విస్తరించేందుకు అధికారులు కొలతలు వేస్తున్నారు. వంతెన నుంచి ఆలయం వరకు 252 ఇళ్లు విస్తరణలో కోల్పోతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. రాజన్న ఆలయానికి రోజూ వచ్చే వేలాది మంది భక్తులు, స్థానికులు ఇరుకు రహదారితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారిని విస్తరిస్తే ఇబ్బందులు పూర్తిగా తొలగనున్నాయి. ఆలయం ముందు రోడ్డు విస్తరణతోనే సమస్యకు పరిష్కారం లభించనుంది. గతంలో ఈ మార్గంలో సర్వే చేసి ఇళ్లకు, దుకాణాలకు అధికారులు మార్కింగ్ చేశారు. అయినప్పటికీ పనులు ముందుకు సాగలేదు. రహదారి ఇరుకుగా ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, వారి వాహనాలతో తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోజూ వేయికి పైగా వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. మరో పది వేల మందికి పైగా భక్తులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఆది, సోమవారాలతో పాటు ఏదేని ఉత్సవాల సందర్భంగా ఈ మార్గంలో వెళ్లాలంటే పద్మవ్యూహాన్ని తలపిస్తుంటుంది. వేములవాడ చుట్టూ బైపాస్ రోడ్ల వెడల్పు పనులు పూర్తయినప్పటికీ గుడి ముందు మాత్రం చేపట్టలేదు. ప్రస్తుతం కొలతలు వేయడంతో ఈసారి రహదారి విస్తరణ పూర్తవుతుందనే ఆశతో భక్తులు, స్థానికులు ఎదురుచూస్తోన్నారు.

# ప్రధాన మార్గం.. ప్రయాణ నరకం?



పెద్దపల్లి :మంథని–కాటారం ప్రధాన రహదారిపై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. అంతర్ రాష్ట్ర మార్గమైన ఈ రహదారి మరమ్మతు ప్రతిపాదనలకే పరిమితమైంది. పలు చోట్ల మలుపులు ప్రమాదకరంగా మారాయి. పాడయిన కల్వర్టులు, వంతెనలతో తరచూ వాహనాలు అదుపు తప్పుతున్నాయి. భట్టుపల్లి నుంచి అడవిసోమన్‌పల్లి వరకు అడుగడుగునా గుంతలే కనిపిస్తున్నాయి. భారీ సంఖ్యలో ఇసుక వాహనాల రాకపోకలతో రహదారి ధ్వంసమవుతోంది. రెండు జిల్లాలను అనుసంధానించే అడవిసోమన్‌పల్లి మానేరు వంతెన శిథిలావస్థకు చేరింది. గుంతల రహదారిపై ప్రయాణం ప్రాణ గండంగా మారింది. మంథని నుంచి అడవిసోమన్‌పల్లి వరకు సుమారు 16 కిలోమీటర్ల దూరంలో 3 వంతెనలు, 16 కల్వర్టులున్నాయి. వెక్లాస్‌పూర్ గాడుదుల గండి గుట్ట, బిట్టుపల్లి సమీపంలోని మరో ఘాట్ రోడ్డు అధ్వానంగా మారింది. ఆరెంద, అడవిసోమన్‌పల్లి సమీపంలోని మలుపుల వద్ద ప్రమాదాలు జరుగు తున్నాయి. ఘాటు రోడ్డు కావడంతో వేగంగా వచ్చి న వాహనాలు బోల్తా పడుతున్నాయి. కల్వర్టులు, మలుపుల వద్ద రాత్రి వేళల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లోనూ కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలకు వెళ్లడానికి అనువుగా ఉండే రహదారిపై అడవిసోమన్‌పల్లి–పీవీనగర్ మానేరు వంతెన శిథిలావస్థకు చేరింది. అప్పట్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దీన్ని నిర్మించారు. పిల్లర్ల మధ్య స్ప్రింగ్ సిస్టమ్ అమర్చారు. 1971లో నిర్మించిన వంతెనకు శాశ్వత మరమ్మతు కరవైంది. పిల్లర్ల మధ్యలోని ఇనుప చువ్వలు పైకి లేచి పెద్ద గోతులను తలపిస్తున్నాయి. రెండు వైపులా ఉన్న రెయిలింగ్ కూడా విరిగిపోతోంది. రెండు వరుసల రహదారిపై సామర్థ్యానికి మించిన భారంతో ఇసుక వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలతో రద్దీ పెరిగింది. గుంతలతో ద్విచక్రవాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. ఆరెంద మలుపు, నాగేపల్లి, అడవిసోమన్‌పల్లి సమీప ప్రాంతాల్లో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. గోదావరిఖని నుంచి మంథని మార్గంలో మల్లేపల్లి సమీపంలో రహదారి అధ్వానంగా మారింది. రామగిరి మండలం కల్వచర్ల, బేగంపేట మధ్యలో నిధుల లేమితో పనులు చేయడం లేదు. మంథని మండలం వెక్లాస్‌పూర్ గాడుదుల గండి ప్రాంతంలో ఆర్టీసీ, కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృత్యువాత పడగా ఆరుగురు గాయపడ్డారు. భట్టుపల్లి సమీపంలోని గుట్ట వద్ద అదుపు తప్పిన వేగంతో కారు బస్సును ఢీకొనడంతో కారు డ్రైవర్ మృతి చెందగా, 12 మందికి గాయాలయ్యాయి. ఈ ఏడాది జనవరి 9న అడవిసోమన్‌పల్లి వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా పడటంతో 16 మందికి గాయాలయ్యాయి. మార్చి 17న భట్టుపల్లి వద్ద ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొనడంతో మహిళ మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. మంథని– కాటారం మార్గంలో జిల్లా పరిధిలో రహదారి ధ్వంసమైంది. మరమ్మతు కోసం ఏడాది కిందట రూ.50 కోట్లతో ప్రతిపాదించాం. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాం. నిధులు విడుదలయితేనే పనులు మొదలవుతాయి.

# మన కంపెనీలకు..సైబర్ దాడులను తట్టుకునే సత్తా తక్కువే



జైపూర్: సైబర్‌దాడులను తట్టుకునే విషయంలో ఇండియా కంపెనీలు చాలా బలహీనంగా ఉన్నాయని తాజా స్టడీ ద్వారా వెల్లడయింది. ఇండియాలో 24 శాతం సంస్థల దగ్గర మాత్రమే ఆధునిక సైబర్ సెక్యూరిటీ రిస్కులను ఎదుర్కొనేం దుకు అవసరమైన టెక్నాలజీలు, సాఫ్ట్‌వేర్లు ఉన్నాయని సిస్కో తాజా రిపోర్టు తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఇండియా అంతటా రాబోయే మూడేళ్లలో ఐదు లక్షల మంది సైబర్ సెక్యూరిటీ నిపుణులకు శిక్షణ ఇస్తామని ప్రకటించింది. గ్లోబల్ బిజినెస్ సెక్యూరిటీ లీడర్‌లు తగిన చర్యలు తీసుకోకపోతే సైబర్‌సెక్యూరిటీ దెబ్బతింటుందని సిస్కో సైబర్ సెక్యూరిటీ రెడీనెస్ ఇండెక్స్ స్పష్టం చేసింది. ఇందులోని వివరాల ప్రకారం.. సైబర్ దాడులను ఎదుర్కోవడానికి రెడీ కావడంచాలా ముఖ్యం. స్టడీలో పాల్గొన్నవారిలో 90 శాతం మంది రెస్పాండెంట్లు వచ్చే 12 నుంచి 24 నెలల్లో తమ వ్యాపారానికి సైబర్ సెక్యూరిటీ దాడులు ఎదురవుతాయని భయపడుతున్నారు. సైబర్ సెక్యూరిటీ రెడీనెస్ విషయంలో ప్రపంచ సగటుతో పోలిస్తే ఇండియా 15 శాతానికిపైగా మెరుగైన పనితీరు కనబరిచింది. ఈ సర్వే ద్వారా 27 మార్కెట్లలోని 6,700 మంది ప్రైవేట్ రంగ సైబర్ సెక్యూరిటీ లీడర్ల అభిప్రాయాలను తీసుకున్నారు. ఇండియాలోని సంస్థలు గ్లోబల్ యావరేజ్ కంటే మెరుగ్గా ఉన్నప్పటికీ, వీటికి రిస్కులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఎందుకంటే 80 శాతం మంది రెస్పాండెంట్లు తమ కంప్యూటర్లపై గత 12 నెలల్లో సైబర్ సెక్యూరిటీ దాడి జరిగిందని చెప్పారు. దీని వలన తమకు కనీసం 500,000 డాలర్లు ఖర్చయిందని 53 శాతం మంది తెలిపారు. రెస్పాండెంట్లలో 95 శాతం మంది తమ భద్రతా బడ్జెట్‌లను రాబోయే 12 నెలల్లో కనీసం 10 శాతం పెంచాలని భావిస్తున్నారు.

# పన్ను బకాయిలపై రవాణా శాఖ దృష్టి



మహబూబ్‌నగర్ : పన్ను చెల్లించని వాహనాలను పట్టుకుని కేసు నమో దు చేస్తున్న మోటారు వాహన ఇన్‌స్పెక్టర్ సంగెం నరేశ్ వాహనాల నుంచి పన్నుల రూపేణా రావాల్సిన ఆదాయంపై రవాణా శాఖ దృష్టి సారించింది. ఇందుకు అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. జిల్లాలో ట్యాక్సీ నంబరు ప్లేటు కలిగిన వాహనాల పన్నులు జిల్లాలో రూ.కోట్లల్లో పేరుకుపోయాయి. రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లకుండా వాహనదారులు ఆన్‌లైన్ కేంద్రాల్లోనూ చెల్లించే వెసులుబాటు ఉంది. గడవు ముగిసినా త్రైమాసిక పన్ను చెల్లించకపోవటంతో అధికారులు వాహనాలపై నిఘా పెట్టి కేసులు నమోదు చేస్తున్నారు. కేసులు నమోదైతే పన్నుపై 200 శాతం అదనంగా జరిమానా విధిస్తున్నారు. ట్యాక్సీ ప్లేట్ వాహనాలు 6,166 : జిల్లావ్యాప్తంగా 6,166 వాహనాలకు సంబంధించి రూ.6.45కోట్లకు పైగా పన్ను బకాయిలు ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు గుర్తించారు. మార్చి 31లోగా ఈ మొత్తాన్ని రాబట్టేలా విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఫిబ్రవరి నుంచి చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో జిల్లా రవాణా శాఖ అధికారులు 1,603 వాహనాల నుంచి రూ. 1.71 కోట్ల పన్ను రాబట్టగలిగారు. అధికారులు తనిఖీల్లో 225 వాహనాలను పట్టుకుని రూ. 70.01 లక్షలు వసూలు చేశారు. వాహనదారులు సొంతంగా ఆర్టీవో కార్యాలయం, ఈసేవా, మీసేవా కేంద్రాలకు వెళ్లి రూ.కోటి చెల్లించారు. ఇంకా రూ.4.74 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ మార్చి 31 వరకు వసూలు చేసేందుకు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. జిల్లాలోని మూడు పురపాలికలు, 441 పంచాయతీల వాహనాల పన్నులే రవాణా శాఖకు రూ.2కోట్లకు పైగా బకాయి ఉన్నట్లు అధికారులు లెక్క కట్టారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి కొన్నేళ్లుగా పన్నులు చెల్లించక రవాణా శాఖ ఆదాయానికి గండి పడుతోంది. పురపాలికలు, పంచాయతీలు పన్ను చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. రవాణా శాఖకు త్రైమాసిక వాణిజ్య పన్ను బకాయిలున్న ప్రభుత్వ, ప్రైవేటు అన్ని వాహనాలకు ఇదివరకే నోటీసులు జారీ చేశాం. నేరుగా వచ్చి చెల్లిస్తే జరిమానా అంత పడదు. కేసులు నమోదు చేస్తే 200 శాతం అదనంగా చెల్లించాలి. ముఖ్యంగా పురపాలికలు, పంచాయతీల నుంచి పన్ను బకాయిలు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. పాత వాహనాలు తక్కు కింద అమ్మినా, ఫైనాన్సు వాళ్లు తీసుకెళ్లినా రవాణా శాఖకు సమాచారం ఇవ్వాలి.

# జాడలేని గ్రావిటీ కెనాల్



జగిత్యాల:జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఏటా సాగునీరందక పొలాలు ఎండిపోతున్నాయి. రైతుల విజ్ఞప్తి మేరకు పోతారం రిజర్వాయర్‌ను అనుసంధానం చేస్తూ జేఎన్టీయూ కాలేజీ వరకు 7.5 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ నిర్మాణం కోసం గతంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జేఎన్టీయూ సమీపంలోని అల్లం కుంట చెరువులోకి నీరు వెళ్లేలా ఆఫీసర్లు డిజైన్ చేశారు. భూసేకరణ కూడా పూర్తయ్యింది. దీని ద్వారా పోతారం, తిర్మలాపూర్, హిమ్మత్ రావుపేట, శనివారంపేట, రాంసాగర్, డబ్బు తిమ్మయ్యపల్లి, పూడూర్, నాచుపల్లి గ్రామాల్లో సుమారు రెండు వేల ఎకరాలకు నీరందించాలని నిర్ణయించారు. అయితే కెనాల్ పనులు ముందుకు సాగడంలేదు. ప్రభుత్వ హామీ నెరవేరడంలేదు. 2019 సెప్టెంబర్ 13న మొదటి విడత పల్లె ప్రగతి కార్యక్రమానికి హాజరయ్యేందుకు కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావుపేటకు వచ్చిన మినిస్టర్లు కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కాన్వాయ్ ని స్థానిక రైతులు అడ్డుకున్నారు. గ్రావిటీ కెనాల్ ఎప్పుడు నిర్మిస్తారని నిలదీశారు. స్పందించిన మంత్రులు మూడు నెలల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అయినా ఇంతవరకు పూర్తికాలేదు. కానీ... కాన్వాయ్ ని అడ్డుకున్న రైతుల మీద కేసులు నమోదయ్యాయి. ఐదేళ్లుగా కోర్డుల చుట్టూ తిరుగుతున్నారు. గ్రావిటీ కెనాల్ నిర్మాణం త్వరగా పూర్తిచేయాలి. ఎన్నో ఏండ్ల నుంచి కెనాల్ నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నాం. కానీ.. పనులు ప్రారంభం కావడం లేదు. నీళ్లు లేక ఏటా ఆయకట్టు ఎండిపోతోంది. ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలి. ఏటా పొలాలు ఎండిపోవడంతో గ్రావిటీ కెనాల్ నిర్మించాలని కోరాం. మినిస్టర్ కొప్పుల, ఎర్రబెల్లి కాన్వాయ్ అడ్డుకోవడంతో మూడు నెలల్లో చేపడతామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికి తట్టేడు మట్టి తీయలేదు. కానీ పోలీసులు పెట్టిన కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం.

# పంచాయతీ భవనాలకు స్థలాల కొరత



నారాయణపేట: జిల్లాలో పలు గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక పాలకులు అవస్థలు పడుతున్నారు. పాలకవర్గ సమావేశాలు నిర్వహించుకోవడానికి కూడా స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త పంచాయతీలు అద్దె గదుల్లో, పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లలో కొనసాగిస్తున్నారు. పాత పంచాయతీల్లో పలు చోట్ల ఉన్న భవనాలు శిథిలావస్థకు చేరాయి. సొంత భవనాలు సమకూర్చాలని ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు మంజూరు చేసినా గ్రామాల్లో నిర్మాణాలకు స్థలాలు దొరకడం లేదు. దీంతో అయిదారు గ్రామాల్లో మినహా మరెక్కడా సొంత భవన నిర్మాణ పనులు ఒక్కడుగు కూడా ముందుకు పడలేదు. ఒక్కో భవనానికి రూ.20 లక్షలు.. : రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు సొంత భవనాల నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకం నిధులు ఒక్కోదానికి రూ.20 లక్షలు చొప్పున కేటాయిస్తూ మూడు నెలల కిందట ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఒక్క గ్రామంలో కూడా పనులు ప్రారంభం కాలేదు. సరైన స్థలాలు దొరకడం లేదని సర్పంచులు పేర్కొంటున్నారు. జిల్లాలో 191 పాత పంచాయతీలు ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కిందట 500 జనాభా ఉన్న మజరా గ్రామాలు, గిరిజన తండాలను కూడా పంచాయతీలుగా ప్రకటించడంతో నారాయణపేట జిల్లాలో 89 కొత్త పంచాయతీలు ఏర్పాటు అయ్యాయి. దీంతో మొత్తం పంచాయతీల సంఖ్య 280కి చేరింది. వాటిలో సొంత భవనాలు కలిగి ఉన్నవి కేవలం 179 మాత్రమే. వాటిలో కూడా పాత భవనాలు శిథిలావస్థకు చేరినవి 36 ఉన్నాయి. 45 గ్రామాల్లో కార్యాలయాలను ఇరుగైన అద్దె ఇళ్లల్లో, 56 గ్రామాల్లో పాఠశాల గదులు, కమ్యూనిటీ హాళ్లలో పంచాయతీ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. పాత భవనాలు శిథిలావస్థకు చేరి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాలకవర్గాలు మొరపెట్టుకోవడంతో ప్రభుత్వం మొత్తం పంచాయతీలకు సొంత భవనాలు అవసరమో నివేదిక కోరగా.. మొత్తం 137 గ్రామాల వివరాలను జిల్లా అధికారులు నివేదించారు.

## వాగుల్లో వృథాగా పోతున్న

# నీటికి అడ్డుకట్ట వేసిన సర్కారు

కుమ్రం భీం ఆసిఫాబాద్, : జిల్లాలోని వాగులు.. వంకల నుంచి వృథాగా పోతున్న నీటిని పంటలకు మళ్లించే లక్ష్యంతో రాష్ట్ర సర్కారు చెక్ డ్యామ్‌ల నిర్మాణంపై దృష్టి పెట్టింది. మూడేళ్ల క్రితం రూ. 22.19 కోట్లతో 6 చెక్ డ్యామ్‌లు నిర్మించగా, 785 ఎకరా లకు సాగునీరందుతున్నది. అలాగే రెండేళ్ల క్రితం మరో రూ.126.70 కోట్లతో 36 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం ప్రారంభించింది. ఇందులో ఇప్పటికే 11 చెక్‌డ్యామ్‌లు దాదాపు పూర్తయ్యాయి. మిగతావి నిర్మాణం లో ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 700 ఎకరాలకు సాగు నీరు అందుతున్నది. ఇటీవల ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 3 చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ. 971.00 లక్షలు, సిర్పూర్ నియోజకవర్గంలో 4 చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి రూ.1278.50 లక్షలతో ప్రతిపాదనలు పంపించారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు యాసంగి పంటలకు వరంగా మారుతున్నాయి. రైతులు మోటార్లు ఏర్పాటు చేసుకొని వాగుల్లోని నీటిని యాసంగి పంటలకు అందిస్తున్నారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలతో ఇది వరకు వాగులో నీరంతా వృథాగా పోయేది. ఒక్క వానకాలం పంటే వేసేటోళ్లం. చెక్‌డ్యామ్ నిర్మించినప్పటి నుంచి యేటా రెండు పంటలు సాగు చేస్తున్నం. వాగులో మార్చి, ఏప్రిల్ నెలల వరకు కూడా నీరు ఉంటుంది.

చెక్‌డ్యామ్ నిర్మించి నీటిని పొలాలకు మళ్లించడం గొప్ప విషయం. భూగర్భ జలాలు పెరిగి బోర్లలో కూడా పుష్కలంగా నీళ్లుంటున్నయ్. ఇంత మంచి ఆలోచన చేసిన సర్కారుకు రుణపడి ఉంటాం. ఖమాన వాగులో వేసవిలో కూడా నీరు ఉంటుంది. చెక్‌డ్యామ్ నిర్మించక ముందు నీరంతా వృథాగా పోయి పెద్దవాగులో కలిసేది. చెక్‌డ్యామ్ నిర్మించినప్పటి నుంచి పంటలకు ఢోకా లేకుంటైంది. పుష్కలంగా నీరుంటుంది. మోటర్లు పెట్టుకొని యాసంగి పంటలకు వాడుకుంటున్నం. నేను ఈ సారి జొన్న పంట వేసిన. తెలంగాణ రాకముందు మా బాధలను పట్టించుకున్నోళ్లు లేరు. సీఎం కేసీఆర్ రైతులకు ఎంతో మేలు చేసే పనులు చేస్తున్నడు.



# ప్రత్యేక నిధులు.. ప్రగతికి మార్గాలు



నేరడిగొండ : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో సీసీరోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మండలంలో ప్రత్యేక అభివృద్ధి నిధులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రోడ్లు శరవేగంగా సాగుతున్నాయి. సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల భవనాలు, ప్రహరీ, డ్రైనేజీలు నిర్మిస్తున్నారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు చకచకా సాగిపోతున్నాయి. దీంతో అంతర్గత రోడ్ల సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 27 గ్రామాలకు గాను రూ.1.50 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. గ్రామ పంచాయతీల వారీగా రూ.10 నుంచి 20 లక్షలు వెచ్చించింది. దీంతో ఆయా గ్రామాల్లో అంతర్గత రోడ్ల సమస్యలు తీరనున్నాయి. ఇందులో బొందిడి, బోరిగాం, బుగ్గారం (బీ), చించోలి, ధన్నూర్(డీ), ఇస్సూర్, కిష్టాపూర్, కొర్టికల్(బీ), కుంటాల(బీ), లఖంపూర్, మథురతండా, నాగమల్యాల్, పట్‌పడితండా, పీచర, రాజులతండా, రేంగన్‌వాడి, శంకరాపూర్, సావర్‌గాం, సుర్దాపూర్, అద్దాల తిమ్మాపూర్, సేవాదాస్‌నగర్, నారాయణపూర్, నేరడిగొండ, యాపల్‌గూడ, తర్నం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజాప్రతినిధులతో సమావేశమై ఏఏ పనులు చేపట్టాల్లో ప్రతిపాదనలు తయారు చేసి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు. ఇందుకోసం సర్పంచ్‌ల నుంచి ఎంపీడీవోల ద్వారా ప్రతిపాదనలు తీసుకున్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి కావచ్చాయి. రోడ్ల పనులు మండలంలో చకచకా జరుగుతున్నాయి.

## రొమ్ము క్యాన్సర్‌ను నివారించడంలో

# సహాయపడే సాధారణ చిట్కాలు..!



ఇతర రకాల క్యాన్సర్ల కంటే బ్రెస్ట్ క్యాన్సర్ కాస్త ముందంజలో ఉందని చెప్పాలి. అంతేకాకుండా, భారతీయ స్త్రీలలో మరణాలు మరియు అనారోగ్యాలకు ఇది ప్రధాన కారణం.క్లోపోకాన్ 2018లో సమర్పించబడిన కన్సాలిడేటెడ్ డేటా ప్రకారం, ఈ ఏడాది మాత్రమే భారతదేశంలో రెండు లింగాలతో సహా 11,50,000 మంది క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కానీ 5 సంవత్సరాల రొమ్ము క్యాన్సర్ సంభవం రేటు 4 లక్షల కంటే ఎక్కువ. చివరి దశ రొమ్ము క్యాన్సర్‌ను నిరోధించడంలో సహాయపడే కొన్ని ఉపయోగకరమైన చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. 30 సంవత్సరాల క్రితం రొమ్ము క్యాన్సర్ అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో ముడిపడి ఉందని భావించారు. అయితే, వేగవంతమైన పట్టణీకరణ మరియు జీవనశైలిలో మార్పులు వ్యాధి వేగంగా పెరగడానికి కారణమయ్యాయి. మరీ ముఖ్యంగా, వ్యాధి మరియు దాని స్క్రీనింగ్ పద్ధతికి సంబంధించిన తీవ్రమైన సామాజిక సాంస్కృతిక కళంకం కారణంగా, రొమ్ము క్యాన్సర్ కేసులు తక్కువగా నివేదించబడ్డాయి లేదా ఆలస్యంగా ఉంటాయి. అందువల్ల, రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి మరియు వ్యాధి యొక్క ప్రభావాన్ని సమయానికి గుర్తించడానికి ప్రజలను ప్రోత్సహించడం అవసరం. రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచడమే ఇందుకు ఏకైక మార్గం. ప్రారంభ రోగనిర్ధారణ సంభావ్యతను పెంచడానికి మరియు ప్రారంభ రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించడానికి, మహిళలు ఈ క్రింది వాటిని క్రమం తప్పకుండా సాధన చేయాలి.

రుతుక్రమం ఆగిపోయిన స్త్రీలు కొన్ని రోజుల తర్వాత రొమ్ములను స్వయంగా పరీక్షించుకోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే, బహిష్టు రాని స్త్రీలు రొమ్ము స్వీయ పరీక్ష చేయించుకోవడానికి ప్రతి నెలా ఒక నిర్దిష్ట రోజును షెడ్యూల్ చేసుకోవాలి. మహిళలు తమ రొమ్ముల ఆకారం మరియు పరిమాణం తెలుసుకోవాలి. చంక ప్రాంతం నుండి పక్కటెముక ప్రాంతం వరకు, మరియు వారి రొమ్ములు సాధారణ రూపాన్ని సుపరిచితం మరియు సుపరిచితం.

వారి చనుమొన ప్రాంతాలలో మరియు చంకల దగ్గర ఏదైనా గడ్డలు లేదా నొప్పిని తనిఖీ చేయడం ముఖ్యం. సాధారణ ప్రదర్శన నుండి ఏదైనా మార్పు ఉంటే అనుభూతి చెందడానికి ప్రయత్నించండి. 40 ఏళ్లు పైబడిన మహిళలు తరచుగా వార్షిక మామోగ్రామ్‌లను కలిగి ఉండాలని సలహా ఇస్తారు. ఇది రొమ్ము కణజాలంలో మార్పులను చూడడానికి తక్కువ-మోతాదు ఎక్స్-కిరణాలను ఉపయోగించే ప్రక్రియ. ఏదైనా సందర్భంలో, ఏదైనా నొప్పి లేదా గడ్డ ఏర్పడినట్లయితే, మహిళలు వెంటనే వైద్యులను సంప్రదించాలి.

# సాహస క్రీడల సమగ్ర సమ్మేళనం.. దండేలి పర్యాటకం!

పుష్కలంగా వన్యప్రాణులతో నిండిన నిర్మలమైన నదీ పరీవాహక ప్రదేశాలు.. అలాంటి పర్యాటక సాహస నేల ఉత్తర కన్నడ జిల్లాలోని దండేలి. ఇక్కడ వేసే ప్రతి అడుగులోనూ ప్రకృతితో మాట్లాడవచ్చు.. ప్రకృతిని పలకరించవచ్చు.. మొత్తంగా ప్రకృతిలో మమేకమవ్వొచ్చు. అందుకే తదుపరి వారాంతపు విహారయాత్రలో హృదయాన్ని తాకే దండేలిని మీ పర్యాటక జాబితాలో తప్పకుండా చేర్చాల్సిందే. రాబోయే సీజన్ ఈ ప్రాంత పర్యటనకు అనుకూలంగా ఉంటుంది. మరెందుకు ఆలస్యం.. అక్కడి ప్రకృతి అందాల మధ్య దాగిన కొన్ని సాహసాలను ఒక్కొక్కటిగా పలకరిద్దాం రండి.

వైట్ వాటర్ రాఫ్టింగ్: వింధ్య పర్వతాలకు దక్షిణంగా తెల్లటి వాటర్ రాఫ్టింగ్‌కు ఉత్తమమైన ప్రదేశాలలో ఇదీ ఒకటి. ఉధృతంగా ప్రవహించే కాళీ నది కెరటాలపై సాగే ఈ సాహసయాత్రకు ఆసక్తితోపాటు ధైర్యం కూడా అవసరమే. దండేలిలో స్థానిక అడ్వెంచర్ అవుట్‌ఫిట్‌లు సాధారణంగా ఒక్కో వ్యక్తికి దాదాపు 1,400 రూపాయలు చొప్పున తీసుకుంటారు. ఉదయం మరియు మధ్యాహ్నం బృందాలుగా పర్యాటకులను తీసుకువెళతారు. అనుభవం లేనివారికి తగిన తాత్కాలిక తర్ఫీదు ఇస్తారు. నిత్యం నిపుణుల పర్యవేక్షణలో మిమ్మల్ని నది వంపుల గుండా వైల్డ్ రైడ్‌కి తీసుకువెళతారు. కయాకింగ్: కాళీ నది జలాల గుండా ప్రయాణించడానికి కయాకింగ్ మంచి ఎంపిక. అలా గ్లైడ్ చేస్తున్నప్పుడు అక్కడి అడవుల సుందరమైన దృశ్యాలను దగ్గరగా చూడవచ్చు. అంతేకాదు, రిజర్వాయర్‌లో జలాలు కలిసే ప్రదేశానికి కూడా వెళ్లవచ్చు. ఇక్కడ నుండి, చుట్టుపక్కల ఉన్న ద్వీపాలలో దాగిన పక్షుల కిలకిలారావాలు మనసారా ఆస్వాదించేందుకు ఈ నదిలో కయాకింగ్ ఎంతో సహకరిస్తుంది. నది వెంబడి ఉన్న కొన్ని జలమార్గాలు నావిగేట్ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. అయినప్పటికీ ఎప్పటికప్పుడు పర్యవేక్షకుల మాటలను అసరించడం ఉత్తమం! మౌంటైన్ బైకింగ్: దండేలిలోని అరణ్యాలలో మౌంటెన్ బైకింగ్ జీవితంలో మర్చిపోలేని అనుభవాన్ని అందిస్తుంది. అరుదైన వన్యప్రాణులకు నిలయమైన దండేలి అరణ్యాలలోని కఠినమైన మార్గాలకు కేరాఫ్ అడ్రస్‌గా చెప్పొచ్చు. మౌంటెన్ బైకింగ్‌ను ఇష్టపడేవారు ఇక్కడి ఇరుకైన వంపులు తిరిగే మార్గాల్లో బైక్‌పై దూసుకుపోవచ్చు. ఎంతో సాహసంతో కూడుకున్న మౌంటైన్ బైకింగ్ ప్రమాదాలతోపాటు ఎన్నో అనుభవాలను చేరువ చేస్తుంది. ఇది కూడా పర్యవేక్షకుల సహకారంతో చేయడం మంచిది.

ట్రెక్కింగ్: పర్వతాలు, నదులు, గుహలు, అరణ్యాలు మరియు లోయలు కలిసి దండేలిని ట్రెక్కర్‌లను ఆహ్లాదకరంగా మారుస్తాయి. ఈ సాహసయాత్రలో కొత్తవారైతే, దండేలి వెలుపల ప్రశాంతత నిండి, సున్నపురాయితో గంభీరంగా దర్శనమిచ్చే కవాలా గుహలు అన్వేషించదగినవి. పెడోమీటర్‌పై ట్రెక్కింగ్ లో మైళ్ల దూరాన్ని దాటిన అనుభవం ఉన్నవారికి సైతం కుల్గి-నాగ్జారీ వ్యాలీ మరియు పాటోలి-షిరోలి ట్రెక్‌లు చాలా సవాళ్లను పరిచయం చేస్తాయి. కఠినమైన ఇక్కడి ట్రెక్ జీవితంలో గుర్తుండుపోయే అనుభవాలను అందిస్తుంది. కాన్యోనింగ్: కాన్యోనింగ్ అనేది హైకింగ్, రాపెల్లింగ్ మరియు క్లైంబింగ్‌లను మిళితం చేసే సాహస క్రీడగా చెప్పుకోవచ్చు. దండేలిలో ప్రవహించే నీటి ప్రవాహాలు సాహశీకుల శరీరాన్ని అమాంతం ముంచెత్తుతాయి. అలాంటి ప్రవాహంలో

ఇలా అన్ని నైపుణ్యాలూ మిలితమయ్యే కాన్యోనింగ్ లాంటి సాహస క్రీడ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీనికి పూర్తిస్థాయిలో అనుభవం అవసరమనే విషయాన్ని గ్రహించాలి. దండేలీ సాహస క్రీడలకు బయలుదేరితే మాత్రం వర్షం లేని సమయాన్ని ఎంపిక చేసుకోవడం అస్సలు మర్చిపోవద్దు.

## బడాబాబులకు రూ.1.29 లక్షల కోట్లు రుణాలు మాఫీ

పెద్ద పెద్ద బడాబాబులకు సంబంధించిన లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు రద్దు చేస్తున్నాయి. దేశంలో నాలుగో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ కెనరా బ్యాంక్ ఒక్కటే 11 ఏళ్లలో రూ.1.29 లక్షల కోట్లు మొండి బకాయిలు (బాడ్ లోన్‌లు) రద్దు చేసింది. అయితే ఎవరెవరికి ఎంత బకాయిలు రద్దు చేసిందో పేర్లను వెల్లడించడానికి మాత్రమే నిరాకరించింది. పూణేకు చెందిన ఆర్టీఐ కార్యకర్త వివేక్ వేలంకర్ బ్యాంక్ రద్దు చేసిన రుణాలు, ఎగవేతదారుల పేర్లను వెల్లడించాలని కోరగా, అందుకు ఎగవేతదారుల పేర్లను వెల్లడించడానికి కెనరా బ్యాంక్ నిరాకరించింది. అలాగే ఈ పెద్ద ఎగవేతదారుల నుండి రికవరీ చేయబడిన మొత్తం గురించి సమాచారాన్ని పంచుకోవడానికి కూడా నిరాకరించింది. రూ.100 కోట్లు అంతకంటే ఎక్కువ రుణాలు తీసుకున్న మొండి బకాయిలను మాఫీ చేసినట్లు తెలిపింది. 2011-12 నుండి 2021-22 వరకు రూ.1,29,088 కోట్లను మాఫీ చేసిందని తెలిపింది. అలాగే 2012-13 నుండి 2019-20 వరకు ఎనిమిదేండ్ల లో కెనరా బ్యాంక్ మొత్తం రూ.47,310 కోట్లను రద్దు చేసింది. అయితే డిఫాల్టర్ల నుండి కేవలం 19 శాతం (8,901 కోట్లు) మాత్రమే రికవరీ చేసింది. అలాగే రూ.1 కోటి అంతకంటే తక్కువ మొత్తం రుణాలు తీసుకున్నవారు 11 ఏళ్లలో రూ.1,30,812.01 కోట్లు బకాయిలు ఉన్నాయని పేర్కొన్న కెనరా బ్యాంక్, వారి వద్ద నుంచి ఎంత వసూలు చేశారనేది చెప్పేందుకు నిరాకరించింది.

# ఆహారాన్ని ఎందుకు దానం చేయాలి..?

“అన్నదాన” అనేది రెండు పదాల కలయిక. ‘అన్నం’ లేదా ఆహారం ‘దానం’. ఇది దానం చేసే చర్య.అన్నదాన అనేది ఒక ‘మహాదాన’ లేదా అన్ని రకాల దాతృత్వాలలో చాలా ముఖ్యమైనది. ‘భూదాన’ (భూదానం), ‘గోదాన’ (గోవుల దానం), ‘అర్థదాన’ (డబ్బు దానం) అనేవి ధనికులు మాత్రమే భరించగలిగే దాన ధర్మాలు. కానీ అవసరాన్ని బట్టి మాత్రమే జీవించే సామాన్యుడు కూడా అన్నదానాన్ని చేయవచ్చు. అన్నదానం ప్రాముఖ్యత ఉపయోగం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం..



అన్నదాన విశిష్టత:ప్రాచీన భారతదేశంలోని ఋషులు ఆకలి అతి పెద్ద పీడ అని చెప్పారు. ఇది సాధారణ వ్యాధి. దీనికి ఆహారం తప్ప మరో చికిత్స లేదు.పురాణాల ప్రకారం, కడుపుని అగ్ని నివసించే ‘అగ్ని కుండ’తో పోల్చవచ్చు. మన శరీరాన్ని తయారు చేసే ఐదు మూలకాలలో అగ్ని ఒకటి. దీనికి సాధారణ ఆహార నైవేద్యాలు అవసరం. నైవేద్యము ఇవ్వకుంటే జీవితము సాగదు. ఈ ‘అగ్ని కుండ’ను ఆర్పడానికి మనం సహాయం చేసినప్పుడు, ఈ చర్య వేలాది యజ్ఞాలు చేయడం కంటే ఎక్కువ పుణ్యఫలాలను ఇస్తుంది. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు “అన్నాద్ భవన్తి భూతాని”. అంటే ఆహారం సమస్త సృష్టిని పోషిస్తుందని అర్థం. ఒక వ్యక్తి ఆకలిని తీర్చడం వల్ల ఇహలోకంలో మంచి ఫలితాలు వస్తాయి. అన్నదానం కేవలం మనుషులకే పరిమితం కాదు. జంతువులు, మొక్కలకు కూడా ఆహారం ఇవ్వాలి. ఎందుకంటే అవి కూడా సృష్టిలో భాగమే. ఈ క్రింది మూడు కథలు అన్నదానం ప్రాముఖ్యతను వివరిస్తాయి. తెలుసుకుందాం.

1. మొదటి కథ:

అన్నపూర్ణా దేవి

ఒకరోజు, శివుడు పార్వతి దేవి పాచికల ఆట ఆడుతున్నారు. పార్వతి ఆడుతున్న తెలివైన ఆటకు శివుడు తన త్రిశూలం, పాము, భిక్షాపాత్రతో సహా అన్నీ కోల్పోయాడు. శివుడు అడవిలో తిరుగుతుండగా విష్ణువు అతని ముందుకు వచ్చి మళ్లీ ఆడమని అడిగాడు. వారిని గెలిపిస్తానని కూడా హామీ ఇచ్చారు. అలా శివుడు పోగొట్టుకున్నదంతా తిరిగి పొందాడు. శివ విష్ణువుల మోసపూరిత ఆట గురించి తెలుసుకున్న పార్వతీ దేవి శివుడు విష్ణువుపై చాలా కోపంగా ఉంది.

పార్వతిని శాంతపరచడానికి విష్ణువు సృష్టిలో ఉన్నదంతా భ్రమ అని చెప్పాడు. మనం తీసుకునే గాలి, వెలుతురు, ఆహారం మాయ. అప్పుడు పార్వతి, ఆహారం మాయ అయితే నేను కూడా మాయగా ఉండాలి. నేను ఇక్కడ ఎందుకు ఉన్నాను అని ఆమె ఆశ్చర్యపోతోంది. పార్వతి లేకుండా సృష్టి కార్యాలన్నీ ఆగిపోయాయి.

అన్నదానం ప్రాముఖ్యత

వెంటనే, శివుడు ఆకలితో ఉన్నాడు. అన్ని లోకాలలో ఆహారం కోసం వెతకడం ప్రారంభించాడు. ఇంతలో లోకం, తన పిల్లలు తిండిలేక కష్టాలు పడుతుండడం చూసి పార్వతి దుఃఖించింది. ఆమె అన్నపూర్ణేశ్వరి రూపాన్ని ధరించి కాశీలో అన్నదానం చేయడం ప్రారంభించింది. అది విన్న శివుడు ఆమె వద్దకు పరుగెత్తాడు. ఆమె నుండి ఆహారాన్ని స్వీకరించాడు. ఈ కారణంగా, విష్ణువు, శివుడు తమ తప్పును గ్రహించి, పార్వతికి క్షమాపణలు చెప్పి, ఆమె తన సొంత రూపానికి తిరిగి వచ్చేలా చేసారు.

2. రెండవ కథ:

-కర్ణుడి మరణ కోరిక

కర్ణుడు కురుక్షేత్ర యుద్ధభూమిలో తన మరణం కోసం ఎదురు చూస్తున్నాడు. శ్రీకృష్ణుడు తన వద్దకు వచ్చినప్పుడు%ా% కృష్ణుడు అతనికి రెండు వరములు ఇచ్చి నీకు ఏమి కావాలి అని అడిగాడు. కర్ణుడి మొదటి కోరిక తన తల్లి కుంతికి తన మరణవార్త తెలియజేసి కర్ణుడు తన పెద్దకొడుకు అని వెల్లడించాలని.. ఏనాడూ అన్నం పెట్టని నేను అన్నం పెట్టే యోగ్యత కలిగిన కుటుంబంలో పునర్జన్మ పొందాలని అంటాడు. కృష్ణుడు అందుకు అంగీకరించిన వెంటనే కర్ణుడు మరణించాడు.

3. మూడవ కథ:

సుదాముడు, శ్రీకృష్ణుడు చిన్ననాటి స్నేహితులు. కానీ కృష్ణుడు రాజు అయ్యాడు. సుదాము పేద బ్రాహ్మణుడిగా మిగిలిపోయాడు. ఒకరోజు సుదాముడు శ్రీకృష్ణుని వద్దకు వచ్చి సహాయం కోరాడు. అతను కానుకగా కొద్ది మొత్తంలో బియ్యం ఉన్న చిన్న సంచితో కృష్ణుడి వద్దకు వస్తాడు. కృష్ణుని రాజభవనంలో, సుదామునికి సాదరంగా స్వాగతం పలికారు. కృష్ణుని సహాయం అడగడానికి సుదాముడు సంకోచించాడు. కాబట్టి, అతను ఏమీ అభ్యర్థించకుండా తిరిగి రావాలని నిర్ణయించుకున్నాడు. సుదాముని చేతిలో ఉన్న చిన్న బియ్యపు మూట చూసి కృష్ణుడు దాని గురించి ఆరా తీస్తాడు. సుదాము అయిష్టంగానే ఆ సంచి కృష్ణుడికి ఇచ్చాడు. ఇది తన ధనిక స్నేహితుడికి వినయపూర్వకమైన బహుమతి అని అతను కోపంగా ఉన్నాడు. కానీ కృష్ణుడికి బహుమతి నచ్చింది. రెండు పిడికెలు అన్నం తిని మిగిలినది భార్య రుక్మిణికి ఇచ్చాడు.

# గుడికి వెళ్లే మహిళలు వెంట్రుకలు విరబోసుకుని వెళ్తున్నారా..?

సాధారణంగా ఒక మహిళ గుడికి వెళ్ళే ముందు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్నది పురాతన కాలం నుండి పూర్వీకులు కొన్ని శాస్త్రాలను రూపొందించి పెట్టారు.అప్పటి నుండి వాటిని తూచా



తప్పకుండా పాటిస్తూ హిందువులుగా సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారు. అయితే మహిళల విషయంలో ఎన్నో పద్ధతులు మరియు అలవాట్లు ఉన్నాయి. కాగా ఈరోజు ఒక విషయం గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. గుడి లోనికి వెళ్ళాలంటే ఒక మహిళ తలస్నానం చేసినా చేయక పోయినా తల వెంట్రుకలను విరబోసుకుని వెళ్ళడం మరియు అలాగే పూజలు చేయడం మంచిది కాదట. అయితే చాలా మందికి ఎందుకు అలా చేయకూడదు అని సందేహం కలుగవచ్చు. అయితే దీనికి శాస్త్రాలలో తగు కారణాలు చెప్పబడి ఉన్నాయి. శాస్త్రాలలో మహిళలకు సంబంధించి ప్రతి ఒక్క విషయాన్ని చాలా క్లియర్ గా చెప్పబడి ఉంది. మహిళలు తలస్నానం ఎప్పుడు చెయ్యాలి ? పీరియడ్స్ అప్పుడు ఏ వస్తువుల్ని తాకాలి ? కుంకుమ మరియు కంకణాలు అలంకరించుకునే నియమాలు ఇలా ప్రతి ఒక్కటి హిందూ శాస్త్రాలలో చెప్పబడి ఉంటాయి.

కాగా గుడిలోకి తల విరబోసుకుని వెళ్ళకూడదు అని మన ఇంట్లో కూడా తరచూ చెప్పడం మీరు గమనించవచ్చు. అయితే గుడికి వెళ్ళినప్పుడు మన మనసు అంతా దేవుడి మీదనే ఉండాలి.

ఆయనను స్మరించుకునే సమయంలో ఎటు వంటి ఇబ్బంది ఉండకూడదు. మనసు మరియు శరీరం శ్వచ్ఛంగా ఉండాలి. ఇక పూజలో ఉన్న సమయంలో వెంట్రుకలు విరబోసుకుని ఉంటే అవి మనల్ని

ఎంతగానో ఇబ్బంది పెట్టే అవకాశం ఉంటుంది. వాటిని సరిచేసుకోవడానికి సమయం అంతా సరిపోతుంది. అంతే కాకుండా జుట్టు విరబోసుకుని ఉంటే మీ పూజలు దేవుడి అంగీకరించరు అన్న విషయం కూడా ప్రచారంలో ఉంది. కాబట్టి స్త్రీలు గుడికి వెళ్ళే ముందు వెంట్రుకలు మంచిగా జడ వేసుకుని వెళ్ళాలి.

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన

ప్రపంచ వ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతు న్నాయి. మూడు దశాబ్దాలుగా ఐక్యరాజ్య సమితి అక్టోబర్ 13 నాడు ప్రకృతి విపత్తుల నివారణ దినోత్సవాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విపత్తుల ద్వారా కలిగే ఆర్థిక నష్టాలను తగ్గించుకునే అంశాన్ని నినాదంగా ఐరాస స్వీకరించింది. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లిష్‌లో “డిజాస్టర్” అంటారు. ఇది మధ్యయుగం నాటి ఫ్రెంచి పదం. దీన్ని మూడు భాషా పదజాలల నుంచి గ్రహించారు.

అవి..1)డస్, ఆస్టర్ అనే గ్రీకు పదాలు.2) డెస్, ఆస్ట్రే అనే ఫ్రెంచ్ పదాలు. 3) డిస్ ఆస్ట్రో అనే లాటిన్ పదాలు గ్రీకు, లాటిన్ భాషల్లో డిజాస్టర్ అంటే ‘దుష్టనక్షత్రం’ అని అర్థం.అలానే విపత్తు అనే పదాన్ని ఇంగ్లీషులో డిసాస్టర్ అంటారు.విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యా వరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి, పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు”. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌర జ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది.

అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణు బాంబులు లాంటివి మానవ కారక విపత్తులు విపత్తుల కిందకి వస్తాయి. విపత్తుల వల్ల 1) వరదలు - 30 శాతంబీ 2) తుపానులు - 21 శాతంబీ 3) కరవు- 19 శాతంబీ 4) మహమ్మారి వ్యాధులు - 15 శాతంబీ 5) భూకంపాలు, సునామీలు - 8 శాతంబీ 6) భూతాపాలు - 4 శాతం 7) హిమపాతాలు - 11 శాతంబీ 8) అగ్ని పర్వతాలు - 1 శాతంబీ 9) కీటక దాడులు - 1 శాతంబీ నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం.. భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. ‘ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్’ రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు ‘వరదలు’గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండ బద్దలు కొట్టింది. 20 ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తులు- పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ, దేశాలు నష్ట పోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది.

అంతకు ముందు 20 ఏళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్టపోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్ లో ఏటా 10 బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం ( 8శాతం) గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవు తున్నాయి. దేశంలోని తీరప్రాంతం విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవ వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టి లో విశేషమైన పాత్ర ఇవి పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్రతీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ.) ఆంధ్రప్రదేశ్ (7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవవైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పై కోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమ తుల్యత లోపించడం వాతా వరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమా రంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈ రంగం, కొన్ని నష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది.

హరికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించి నపుడు ఈ బీమా రంగం సాయం అందిస్తున్నది.6.10.2009 నాటి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ జి.వో.23 ప్రకారం పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి 5000, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి 4000, బట్టల కోసం1500 పాత్రల కోసం1500, బియ్యం 20 కిలోలు, కిరోసిన్ 5 లీటర్లు ఇస్తారు. పర్యావరణ పరిరక్షణ చట్టం(1986)కు అనుబంధంగా తీరప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది కొన్ని వర్గాల కార్యకలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫల మయింది. విదేశీ నౌకా నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడివడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలు (సీఆర్ జెడ్-1,2,3)గా విభజించారు. ఆయా ప్రాంతాల్లో వివిధ నిర్మాణం చేపట్టడానికి నియంత్రణలు విధించాలి. అయితే పలు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగా ఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసు కొచ్చారు తప్పితే, నోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలుచేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991 మధ్య కాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు.

ఈ నోటిఫికేషన్ అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. అయితే నిబంధనల అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించి ప్రకృతి వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అభివృద్ధి పనుల పేరిట మడ అడవులు, హరితవనాలను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విపత్తుల యాజమాన్య ప్రణాళికల అమలు మొక్కుబడిగా మారాయి. 2011 నుంచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మించ తలపెట్టిన బహుళ ప్రయోజక షెల్టర్ల

దశాబ్దాల క్రితంనాటి తుపాను షెల్టర్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపరచాల్సిన అవసరం ఉంది. నష్టం అంచనాలో పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగ స్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా, గొలుసుకట్టు హరిత వనాల పెంపకానికి, మడ అడవుల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ వనీకరణ నిధులను సమకూర్చాలి. వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వ వ్యవస్థల స్పందన బట్టి బాధిత ప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కోగలమనే ధైర్యం కలిగించాలి.

# రికార్డు స్థాయిలో విద్యుత్తు వెలుగులు



అమరావతి: నాగార్జునసాగర్ కుడిగట్టుపై ఉన్న జల విద్యుత్ కేంద్రం ఈ ఏడాది (మార్చి 1 నాటికి) రికార్డు స్థాయిలో 283.513 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి చేసి కొత్త మైలురాయిని చేరుకుంది. కుడిగట్టు విద్యుత్తు కేంద్రం స్థాపించి ఫిబ్రవరి 25 నాటికి 40 ఏళ్లు పూర్తయిన వేళ ఈ రికార్డు సాధించడం విశేషం. గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ప్రతి నెలా విద్యుత్తు ఉత్పత్తి జరగడంతో ఈ ఘనత సాధించారు. నాగార్జునసాగర్ జలాశయంలో 530 అడుగులపైన నీటి నిల్వలున్నప్పుడు సాగర్ కుడికాలువ కింద అవసరాలకు కుడిగట్టు విద్యుత్తు కేంద్రం నుంచి తీసుకుంటున్నారు. విద్యుత్తు కేంద్రం నుంచి 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే వెసులుబాటు ఉంది. అయితే కుడికాలువ సామర్థ్యం 11 వేల క్యూసెక్కులే కావడంతో ఆ మేరకే నీటిని వదులుతున్నారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు సాగర్ కుడికాలువ కింద తాగు, సాగునీటి అవసరాలకు నీటిని విడుదల చేసే క్రమంలో డ్యామ్‌లో 530 అడుగులపైన నిల్వలు ఉండటంతో పవర్‌హౌస్ ద్వారా నీటిని వాడుకున్నారు. దీంతో వేసవిలో (ఏప్రిల్, మే నెలల్లో)నూ కొంతమేర విద్యుత్తు ఉత్పత్తి చేశారు. జూన్ నుంచి నదికి వరద నీరు రావడంతో కాలువకు నిరంతరాయంగా నీటిని విడుదల చేస్తుండటంతో విద్యుత్తు ఉత్పత్తి కొనసాగుతోంది. నాగార్జునసాగర్ కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో 1983 ఫిబ్రవరి 25న ఉత్పత్తి మొదలైంది. గత నెల 25 నాటికి 40 ఏళ్లు పూర్తయింది. ప్రారంభించినప్పటి నుంచి ఈ మార్చి వరకు మొత్తం 6,032.533 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి చేశారు. 2006-07లో అత్యధికంగా 283.512 మిలియన్ యూనిట్ల ఉత్పత్తితో ఈ కేంద్రం రికార్డు సృష్టించింది. దాన్ని అధిగమిస్తూ ఈ నెల 1న 283.513 మిలియన్ యూనిట్ల మైలురాయిని చేరుకుంది. కుడి కాలువకు నీటివిడుదల కొనసాగుతున్నందున ఇంకా ఉత్పత్తి జరుగుతోంది. నిరంతర పర్యవేక్షణ, విద్యుదుత్పత్తికి అంతరాయం కలగకుండా కాలువ అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేయడంతో రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధ్యమైందని జెన్‌కో ఇంజినీర్లు తెలిపారు.

# కాలువ కప్పేసి..స్థలాలగా మార్చేసి..?

కాశీబుగ్గ:పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలోని పురుషోత్తపురం రెవెన్యూ పరిధి వరద నీటి కాలువ అక్రమణదారుల పాలవుతోంది. కొంతమంది అక్రమార్కులు తప్పుడు పత్రాలు తయారు చేసి తాజాగా రూ.1.50 కోట్ల విలువ చేసే కాలువను ఆక్రమించుకుని ఇంటి స్థలాలుగా మార్చేసి ఏకంగా విక్రయాలకు తెరతీశారు. సూదికొండ, నెమలికొండల నుంచి వచ్చే వరద నీరు ఈ కాలువ గుండా దిగువ భాగానికి వెళ్లాల్సి ఉంది. అందుకు సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలోని ఈ కాలువ ఎర్ర చెరువు వరకు ఉండేది. గతంలో నాలుగు ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురైంది. మిగిలిన సుమారు ఎకరానూ తాజాగా ఇంటి స్థలాలుగా మార్చేసి కొందరు అమ్మేస్తున్నారు. ఈ కాలువ భాగంలో 2001లో పలువురికి అప్పటి రెవెన్యూ అధికారులు ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేశారు.

కాగా మిగిలిన భాగానికి కొంతమంది డీ పట్టాలు సృష్టించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని 2012-2013లో అప్పటి తహసీల్దారు పార్వతీశం పోలీస్ కేసులు సైతం పెట్టారు. తదనంతర కాలంలో అధికారులు దాన్ని పట్టించుకోక పోవడంతో అక్రమార్కులు మరోసారి విక్రయాలకు పాల్పడుతున్నారు. వంద గజాల చొప్పున ఇంటి స్థలాలుగా మార్చి ఒక్కోటి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నారు. గతంలో ఇంటి స్థలాలకు పట్టాలు పొందిన లబ్ధిదారులు ప్రస్తుతం కనిపించకుండా పోవడం కూడా వీరికి కలిసొచ్చింది. ఇప్పటికే 20 సెంట్లకుపైగా విక్రయించేసి



నట్టు తెలుస్తోంది. కాలువలో చేపడుతున్న అక్రమ విక్రయాలకు పక్కనున్న జిరాయితీ సర్వే నంబర్‌తో రిజిస్ట్రేషన్లు కూడా చేయించేస్తున్నారు. ఈ ప్రాంతంలో వంద గజాల జిరాయితీ స్థలం రూ.10 లక్షలు వరకు ధర ఉంది. కాలువ ప్రాంత స్థలం కావడంతో అందులో సగానికి అంటే రూ.5 లక్షలకు విక్రయిస్తున్నారు. కాలువ ప్రాంతంలో ఇటీవల విక్రయాలు జరుగుతున్నట్లు మా దృష్టికి రాలేదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. ఇటువంటి స్థలాలను ఎవరూ కొనుగోలు చేయవద్దు. కొంటే తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

# పల్లెల్ని ముంచెత్తుతున్న గుట్కా

మార్కాపురం : జిల్లాలోని మారుమూల పల్లెల్నీ గుట్కా ముంచెత్తుతోంది. న్యాయస్థానం ఉత్తర్వులున్నాయంటూ పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గత కొంతకాలంగా ఉదాసీనంగా ఉండడంతో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. బడ్డీ మొదలు సరకుల దుకాణం వరకు అన్నిచోట్లా అమ్మకాలు సాగుతున్నాయి. ప్రతి నెలా రూ. 10 కోట్ల వరకూ వ్యాపారం జరుగుతున్నా అధికార యంత్రాంగం గుట్కా కట్టడికి తీసుకుంటున్న చర్యలు శూన్యం. జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి రూ.కోట్ల విలువ చేసే గుట్కా, పాన్ మసాలను దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. ఇటు పోలీసులు, అటు ఆహార తనిఖీ అధికారులు పట్టించు కోకపోవడంతో అక్రమార్కులు ఆడింది ఆట .. పాడింది పాటగా మారింది. జిల్లాకు అధిక శాతం బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి గుట్కా వస్తోంది. ఇతర సరకుల మాటున వీటిని తీసుకొస్తున్నట్లు తనిఖీల్లో స్పష్టమవుతోంది. అయితే ఆహార భద్రత అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో పశ్చిమ ప్రాంతంలో అక్రమార్కులు పెద్దఎత్తున విక్రయాలు చేపడుతూ రూ. కోట్లు సంపాదిస్తున్నారు. తమకున్న పరిచయాలతో పోలీసు, సెబ్ అధికారులను దారిలోకి తెచ్చుకుని కార్యకలాపాలు నడిపిస్తున్నారు. దీంతో సరకు నిల్వ కేంద్రాల వైపు యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదు. పశ్చిమ ప్రకాశంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఓ అధికారి కనుసన్నల్లో మార్కాపురం, వైపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఈ అక్రమ వ్యాపారం సాగుతున్న



ట్లు తెలుస్తోంది. రూ.లక్షల విలువ చేసే సరకును నియోజక వర్గ కేంద్రాల్లో నిల్వ చేసి అక్కడి నుంచి మారుమూల గ్రామాలకు చేరవేస్తున్నారు. తరలించే ముందు సంబంధిత శాఖ అధికారులకు ముందస్తు సమాచారం కూడాఉంటోందన్న ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారి ఆశీస్సులతో ఈ వ్యాపారం సాఫీగా సాగుతున్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కనిగిరి, మార్కాపురం, పొదిలి, గిద్దలూరు ప్రధాన కేంద్రాలుగా విలువైన సరకు చేతులు మారుతోంది. మార్కాపురం డివిజన్ కేంద్రంగా సరకు సరఫరా చేసే ఓ వ్యాపారిపై గతంలో పోలీసులు సస్పెక్ట్ షీట్ తెరిచారు. ప్రస్తుతం దాన్ని తొలగింపజేసుకునేందుకు అధికారుల అండతో పావులు కదుపుతున్నాడు. గుట్కా విచ్చలవిడి వినియోగంతో పశ్చిమ ప్రాంతంలో క్షయ, క్యాన్సర్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీనికితోడు ఇటీవల శ్వాసకోస సంబంధిత సమస్యలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

రైల్వేకోడూరు: అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీ యూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పోలీసునిర్బంధం, అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా అంగన్వాడీలకు జీతాలు ఇస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకు నెరవేర్చలే దన్నారు. తమ సమస్యలు చెప్పు కోవడా నికి విజయ వాడలో మహా ధర్నాకు పిలుపు నిచ్చిన నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారన్నారు. ఈ విధానాలను విడనాడకపోతే వచ్చే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించక తప్ప దన్నారు. జీవో1ని రద్దు చేయాలన్నారు. సు ప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. టీఏ, డీఏలు చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వా లన్నారు. జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రతి నెలా జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం




లేదన్నారు. వేతనా లు పెంచాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసి న సీఐటీయూ నాయకులను తక్షణం విడుదల చేయాలని కోరారు. అంగన్వాడీ యూనియన్ గౌరవాధ్యక్షురాలు డి. వనజ కుమారి, ఈ. శిరీషా, జై. కుమారి, లక్ష్మీనరస మ్మ, శ్రీవాణి, స్వర్ణ, శశికళ, రెడ్డమ్మ, దుర్గా, కళ, మణెమ్మ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ దశలోనే ధ్వంసమవుతున్న మినీ ట్యాంక్‌బండ్

పెద్దపల్లి: పెద్దపల్లి పట్టణ వాసులకు ఆహ్లాదం పంచాలన్న లక్ష్యంతో నిర్మించిన మినీ ట్యాంకుబండ్ నిర్వహణలో అడుగడుగునా నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఎనిమిదేళ్ల కిందట రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయలో భాగంగా జిల్లాకేంద్రంలోని ఎల్లమ్మ-గుండమ్మ చెరువు కట్టలను మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.7 కోట్ల అంచనాతో విడతల వారీగా నిధులు విడుదల చేసింది. అయిదేళ్ల కిందట పనులు ప్రారంభం కాగా ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు పూర్తయిన నిర్మాణాలను సంరక్షించడంలో పురపాలిక విఫలమైంది. కట్టపై నుంచి ద్విచక్రవాహనాల రాకపోకలను నియంత్రించేందుకు ఇటీవల చందపల్లి వైపు బారికేడ్లు ఏర్పాటు చేసినా పశువుల సంచారం ఆగడం లేదు. ఆకతాయిల చేష్టలతో కట్టపై పలు చోట్ల రేయిలింగ్ దెబ్బతింది. చెరువు లోపలి వైపు రాయితో చేసిన రివిట్‌మెంట్ పనుల్లో నాణ్యత కొరవడి రాళ్ల మధ్య పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. 1.75 కిలోమీటర్ల పొడవైన కట్టపై తారు రోడ్డు నిర్మించిన అధికారులు నడక మార్గానికి మట్టితో దారి ఏర్పాటు చేయలేదు.

కట్టపై విద్యుద్దీపాల బిగింపునకు ఇటీవలే పనులు మొదలయ్యాయి. నాసిరకం పనులతో పలు చోట్ల సీసీ నిర్మాణాలు దెబ్బతిన్నాయి. ఇప్పటికైనా పురపాలిక అధికారులు స్పందించి ట్యాంకుబండ్ నిర్వహణపై దృష్టి సారించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# ఇసుక తవ్వకాలను అడ్డుకున్న రైతులు!

కలికిరి: బాహుదా నదిలో విచ్చలవిడిగా జరుగుతున్న ఇసుక తవ్వకాలపై ఆగ్రహించిన పరిసర గ్రామాల రైతులు ఇసుక రవాణా వాహనాలను మేడికుర్తి సమీపంలో అడ్డుకున్నారు. దీంతో రైతులు, ఇసుక వాహనదారుల మధ్య కొద్ది సేపు వాగ్వాదం జరిగింది. సమాచారం అందుకున్న ఎస్ఐ లోకేష్‌రెడ్డి సిబ్బందితో బాహుదా నది వద్దకు చేరుకున్నారు. ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేకపోవడం, అసలు తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలో ఇసుక రీచ్‌కు గుర్తింపు లేదని తేలడంతో టిప్పర్లు, ట్రాక్టర్లు తీసుకుని వాహనదారులు అక్కడి నుంచి జారుకున్నారు. చివరికి రైతుల అభ్యర్థనతో ఇసుక వాహనాలు నదిలోకి రాకుండా ఎస్ఐ లోకేష్ రెడ్డి దగ్గరుండి ఎక్స్‌కవేటర్‌తో కాలువ తవ్వించారు. నదిలోనే తవ్వకాలు జరిపి నిల్వ ఉంచిన దాదాపు 5 వేల టన్నుల భారీ ఇసుక డంప్‌ను రైతుల ఒత్తిడితో వీఆర్వో శంకరయ్య స్వాధీనం చేసుకున్నారు. బాహుదా నదిలో మేడికుర్తి వద్ద గతంలో ఇసుక రీచ్‌ను అధికారులు గుర్తించారు. కొద్ది కాలం అధికారికంగా తవ్వకాలు కూడా జరిగాయి. అయితే రైతులు ఫిర్యాదు చేయడంతో అప్పటి సబ్ కలెక్టరు చేకూరి కీర్తి రీచ్ పరిసరాలను పరిశీలించారు. నది మీద నిర్మించిన ఆర్అండ్‌బీ బ్రిడ్జికి అటు ఇటు 500 మీటర్లు ఇసుక తవ్వకాలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేగాకుండా మరోవైపు నమాజు కట్ట వద్ద బాహుదా నది మీద గతంలో చెక్‌డ్యాం నిర్మించారు. చెక్‌డ్యాంకు అటు ఇటుగా 500 మీటర్ల వరకూ ఇసుక తవ్వకాలు జరపకూడదంటూ నీటిపారుదల శాఖ అధికారులు నిషేధం విధించారు. వివిధ రకాల నిషేధాజ్ఞల కారణంగా మేడికుర్తి రీచ్‌లో గత రెండేళ్ల నుంచి ఇసుక తవ్వకాలు ఆగిపోయాయి. సబ్ కలెక్టరు ఉత్తర్వులను కూడా విస్మరించి ఇటీవల కాలంలో తిరిగి తవ్వకాలు మొ



దలైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసుక తరలింపు పరాకాష్టకు చేరుకుంది. ఇటు రహదారి బ్రిడ్జికి, అటు చెక్‌డ్యాంకు ముప్పు సమీపించడంతో మంగళవారం పరిసర గ్రామాల రైతులు మూకుమ్మడిగా బాహుదా నది వద్దకు చేరుకుని ఇసుక వాహనాలను అడ్డుకోవడంతో మొత్తం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రెవెన్యూ అధికారుల కుమ్మక్కుతోనే ఇష్టారీతిన ఇసుక తవ్వకాలు సాగుతున్నాయని రైతులు ఆరోపించారు. బాహుదా నదిలోనే ఎలాంటి అనుమతులు లేకుండా చీకటిపల్లె, పల్లవోలు, గుండ్లూరు వరకూ రద్దు చేసిన రీచ్‌ల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. బాహుదా నదిలో ఇప్పటికే రెండు చెక్‌డ్యాంలు కూడా ధ్వంసమయ్యాయని, రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఇసుక అక్రమ రవాణా భారీగా జరుగుతోందని కూడా రైతులు ఆరోపిస్తున్నారు. వీఆర్ఏ మల్లికార్జున, రైతులు సురేషకుమార్ రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, మధుసూదన రెడ్డి, జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.


# స్వర్ణాల చెరువు ఆక్రమణల దరువు

నెల్లూరు: జిల్లాలోనే స్వర్ణాల చెరువు ప్రసిద్ధి గాంచింది. దాదాపు 3,500 ఎకరాల విస్తీర్ణం, 0.70 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. 12 వేల ఎకరాలకు సాగునీరు, నెల్లూరు నగరానికి తాగునీరు అందిస్తోంది. ఇలాంటి కీలక నీటివనరుపై కొందరు అధికార పార్టీ నాయకుల కన్ను పడింది. కొన్నేళ్ల నుంచి ఆక్రమిస్తున్నారు. వందల ఎకరాలను పూడ్చి నిర్మాణాలు చేపడుతున్నారు. దాంతో దాని రూపురేఖలే మారిపోతున్నాయి. కొండ్లపూడి ప్రాంతంలో కొందరు పొలాలుగా మార్చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో చెరువు కనుమరుగయ్యే ప్రమాదముంది. ఫలితం గా సాగునీటి ఇబ్బందులతో పాటు నగరవాసులకు తాగునీటి ఎద్దడి నెలకొనే ముప్పు పొంచి ఉంది. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రస్తుతం సర్ణాల చెరువును యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. ఎలాంటి పట్టా లేకుండా.. 12 అంకణాల స్థలం రూ.3 లక్షలు చొప్పున నిరుపేదలకు బేరం పెడుతున్నారు. తక్కువ ధరకు స్థలం దొరుకుతుండటంతో కొందరు పేద, మధ్య తరగతి ప్రజలు వాటిని కొనుగోలు చేసి నిర్మాణాలు చేస్తున్నారు. బెదిరింపులకు పాల్పడుతున్నారు.

# మూడేళ్ల సాగులో ముప్పుతిప్పలు

రాజంపేట : వేసవిలో నన్నారికి మంచి డిమాండ్ ఉంటుంది. కూల్ డ్రింక్స్ షాపుల్లో ఎక్కడా చూసినా నన్నారి బాటిల్స్ దర్శనమిస్తుంటాయి. నన్నారికి పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మంచి లాభాలు గడించవచ్చున్న కొందరు రైతుల ఆశలు అడియాసలయ్యాయి. పంట సాగు చేసినా కొనేవారు లేక పెట్టిన పెట్టుబడులు కూడా దక్కుతాయోలేదననే ఆందోళనలో ఉన్నారు. మామూలుగా నన్నారి పంట అడవుల్లో ఉంటుంది. అడవుల్లో ఉండే నన్నారి వేర్లను అటవీ ఫలాలపై ఆధారపడి జీవించే గిరిజనులు తీసుకొచ్చి వ్యాపారస్తులకు అమ్ముతారు. అటవీ ప్రాంతాల్లో నన్నారి ఎక్కువగా ఉంటుంది. భూమిలో ఉండే ఈ నన్నారి వేర్లు తెచ్చి వ్యాపారస్తులకు అమ్మడం గిరిజ నులకు అలవాటు. ప్రభుత్వం కూడా అటవీ ఫలాలను ఆధారం చేసుకుని జీవించే గిరిజనులకు ప్రోత్సాహకంగా నన్నారి వేర్లను అడవుల నుంచి తెచ్చుకోవడానికి అనుమతులు ఇస్తూ ఉంటుంది. అయితే రానురాను నన్నారి జ్యూస్‌కు భారీ డిమాండ్ పెరగడం కొందరు అటవీ ఫలాలను ఆధారం చేసుకుని జీవించే గిరిజనుల ద్వారా నన్నారి విత్తనాలు కిలోకు సుమారు 25 వేల రూపాయలు ఖర్చు చేసి ఈ పంటను సాగు చేయడం ప్రారంభించారు. ఓబులవారిపల్లె మండలంలోని టి.కమ్మపల్లె, బొమ్మవరం తదితర ప్రాంతాల్లో సుమారు 100 ఎకరాల్లో ఈ నన్నారి పంటను కొందరు రైతులు సాగు చేశారు. ఎకరాకు ఒకటిన్నర కిలో నుంచి రెండు కిలోల విత్తనాలను తెప్పించుకుని వాటిని విత్తి సేంద్రియ ఎరువులను వాడుతూ ఈ పంట సాగు చేయడం ప్రారంభించారు. మామూలుగా ఏదైనా పంట మూడు నెలలు, ఆరు నెలలలో లేదా ఏడాదిలో చేతికొస్తుంది. అటువంటిది ఇదే నన్నారి పంట మూడేళ్లకు గానీ దిగుబడి రాదు. భూమిలో మూడేళ్ల పాటు నన్నారి వేర్లు బాగా ఎదిగి ముదిరిన తరువాత షరబత్‌కు ఉపయోగపడతాయి. మూడేళ్ల సాగులో భారీ ఎత్తున సేంద్రియ ఎరువులను వాడాల్సి ఉంటుంది. ఒక ఎకరా సాగుకు విత్తనాల కొనుగోలుకు, సాగు ఖర్చులకు సేంద్రియ ఎరువులకు మొత్తం కలిపి దాదాపు రెండున్నర లక్షల రూపాయలు ఖర్చు వస్తుంది. మూడేళ్ల తరువాత ఒక ఎకరాకు సుమారు 2 లక్షల రూపాయలు ఖర్చు చేయనిదే వేర్లను బయటకు తీయలేరు. భూమిలో రెండున్నర అడుగుల లోతులో ఉండే ఈ వేర్లను బయటకు తీయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఒక ఎకరాలో నన్నారి వేర్లను బయటకు తీయడానికి సుమారు పది రోజులు పడుతుంది. ఈ విధంగా ఒక ఎకరా పంటను సాగు చేసి బయటకు తీయడానికి మూడేళ్లు ఎదురు చూడటంతో పాటు రూ.5 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. తీరా పంట చేతికొచ్చిన తరువాత దీనిని అమ్మాలన్నా ఎవ్వరూ రావడం లేదు. అడవుల ద్వారా వచ్చే వేర్లే వ్యాపారులకు సరిపోతున్నాయి. రైతులు సాగు చేసిన ఈ నన్నారికి మార్కెట్‌లో డిమాండ్ లేకపోవడం, అడిగేవారు లేక, కొనేవారు లేకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. మామూలుగా అయితే ఎకరాకు నాలుగు టన్నులు దిగుబడి వస్తుంది. ఒక టన్ను రూ.3 లక్షలు ధర పలుకుతుంది. ఎకరాకు 4 టన్నులకు గానూ 12 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది.

ఖర్చులు రూ.5 లక్షలు పోనూ ఎకరాకు కనీసం 7 లక్షల రూపాయలు లాభం రావాలి. అటువంటిది దీనిని అడిగే వారే లేకపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. వేర్లను బయటకు తీసిన తరువాత ఎండలో సుమారు రెండు నెలలు ఆరబెట్టాల్సి ఉంటుంది. పొరపాటున వర్షం పడితే ఇక ఆ పంటకు విలువే ఉండదు. ఈ విధంగా అనేక



ఆటుపోట్లు ఎదుర్కొని ఈ పంటను నమ్ముకుని ఎకరాకు 5 లక్షల పైబడిఖర్చు చేసి సాగు చేస్తే పంటను అడిగే వారే లేకపోవడంతో ఎవరి పొలాల్లో వారే ఈ పంటను భూమిలోనే పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంటను ఉంచుకోలేక, అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ఉద్యానవన శాఖాధికారి సురేషను వివరణ కోరగా మామూలుగా అటవీ ప్రాంతంలో

ఈ నన్నారి చెట్లు భూగర్భంలో దొరుకుతాయన్నారు. రైతులు ఎవ్వరూ మన ప్రాంతంలో సాగు చేయరని తెలిపారు. అయితే కొందరు అక్కడక్కడా ఈ పంటను సాగు చేశారని, మూడేళ్ల పంటనే సేంద్రియ ఎరువుల ద్వారానే సాగు చేస్తారన్నారు. మార్కెట్ విషయం తమ పరిధిలో ఉండదని తెలిపారు. నన్నారి పంటను నమ్ముకుని నట్టేట మునిగిపోయాం. కొందరు ఇతర ప్రాంత రైతులు నన్నారి పంటను సాగు చేస్తే పెద్ద ఎత్తున లాభాలు వస్తాయని చెబితే నేను ఏకంగా 5ఎకరాల్లో ఈ మూడేళ్ల కిందట సాగు చేశాను. ఎకరాకు 5 లక్షలు ఖర్చు అయింది. భూమిలోనే రెండున్నర అడుగుల లోతులో నన్నారి వేర్లు అల్లుకొని ఉన్నాయి.ఆ వేర్లను తీసి అమ్ముదామంటే అసలు దీనిని అడిగేవారే లేరు.

# అన్నా క్యాంటీన్ భవనం నిరుపయోగం



దర్శి : దర్శి పట్టణంలో లక్షలాది రూపాయల వ్యయంతో ని ర్మాణం చేపట్టిన అన్నా క్యాంటీన్ భవనం మధ్యలోనే నిలిచిపోయింది. చిల్లచెట్లు పెరగడంతో భవనం అస్తవ్యస్తంగా మారింది. మెటీరియల్ చెడిపోతోంది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేదలకు రూ.5కు భోజనం అందించేలక్ష్యంతో అన్నా క్యాంటీన్ భవనం నిర్మాణం చేపట్టారు.

అప్పటి మంత్రి శిద్దా రాఘవరావు 2019 ఫిబ్రవరిలో భవన నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. భవన నిర్మాణానికి రూ.38 లక్షలు కేటాయించారు. శ్లాబు లెవల్‌కు పూర్తయ్యేసరికి 2019 అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఆ తర్వాత అన్నా క్యాంటీన్ భవన నిర్మాణం గూర్చి పట్టించుకున్న నాథు డే లేడు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం అందించే పథ కం ఎత్తివేయడంతో ఇ క్కడ భవన నిర్మాణాన్ని వదిలేశారు. దీంతో లక్షలాది రూపాయల ప్రజాధ నం వృథా అయింది. ఆ భవనాన్ని పూర్తిచేసి ప్రజావస రాలకు వినియోగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com